Government may, after consultation with the High Court, so appoint Vacation Civil Judge not below the rank of a Subordinate Judge'' be omitted. This portion had to be omitted· The real purpose of appo int. ing a vacation judge is that he will hear emergency appeals during holidays when the courts are closed and if the appeal is against the same Subordinate Judge it would be a problem and no one would get any relief and no purpose would be served by such a provision. there fore I sug.est that this provision be omitted, and only judges of the rankof Civil Judge or Additional Civil Judge may be appointed as vacation judge

My last point is regarding the appointment of a Registrar on the lines of the High Court' so that he may look into the details of the cases. In the Civil Courts, especially in the city we find that more expenses are incurred and delays are taking place. Therefore the Governm ent has to appoint a Registrar for the purpose.

Regarding unlimited powers of the district Judge, now the cases would be preferred to them in their courts but in cases of over a lakh of rupees, the cases should be filed in the High Court. If this is done naturally the work would be reduced to a larger extent in the lower courts and the High Court could take better decisions in such bigger matters· A Full Bench or a person of the rank of a High Court Judge would take decisions in such matters. I hope these amendments would be considered dy the Government.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా. జూరిసిడిక్షన్ పెంచుతూ తీసుకువచ్చిన ఈ బిల్లుకు సంబంధించి డిస్ట్రిక్టు మునిసిఫ్స్ జూరిసిడిక్షన్ పెంచడం సరైనదే. జిల్లా జడ్జిలకు కూడా 20 వేలకు పెంచడం సరైనదని నా అభిప్రాయం. హైకోర్టు ఎడ్వకేట్లకు కేసులు తగ్గుతాయని తప్పితే అక్కడ ఉండే ప్రజలకు అందుబాటులో వ్యవహారం జరగాలంటే ఆ రకంగా పెంచడం మంచిదని నా అభిప్రాయం. కొన్ని తాలూకాలలో మునిసిఫ్ మేజస్ట్రేట్స్ లేరు. సెకండ్ క్లాస్ మేజస్ట్రేట్స్ ఉన్నారు. అందువల్ల ఆ తాలూకావారు మరొక తాలూకాకు వెళ్ళవలసి వస్తున్నది. చాలాచోట్ల జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజస్ట్రేట్స్, మునిసిఫ్-మేజస్ట్రేట్స్ ఉన్నారు. అందువల్లనే సివిల్ కేసులు ఎక్కువగా ఉన్నచోట్ల క్రిమినల్ కేసులు ఎక్కువగా పెండింగ్‌గా ఉన్నట్లు మనకు కనబడుతోంది. ప్రజలకు ఇబ్బందిగా ఉంది. జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజస్ట్రేట్ పోస్టులను ఎత్తివేసి మునిసిఫ్—మేజస్ట్రేట్స్‌ను అన్ని తాలూకాలలో పెడితే ఒకే పర్యాయం సివిల్, క్రిమినల్ కేసులు డిస్పోజలుకు వస్తుంది. ఆ రకంగా చేయాలని కోరుతున్నాను. సెలవల విషయంలో హైకోర్టు నుంచి జిల్లా జడ్జిలకు పెట్టారు. ఒక్కక్క తాలూకా లెవెలులో మునిసిఫ్ మెజస్ట్రేట్, ఎడిషనల్ మునిసిఫ్ మేజస్ట్రేట్ ఉన్నప్పుడు జిల్లాలకు వెళ్ళి అక్కడ ఒక ప్లీడరును పెట్టుకునే బదులు తాలూకా లెవెలులోనే ఒక ఆఫీసరు కొంతకాలం, రెండవ ఆఫీసరు మిగిలిన కాలం సెలవులలో ఉండేట్లు చేస్తే పార్టీలకు ఇద్దరు ప్లీడర్లను పెట్టుకునే ఖర్చులు తప్పుతాయి. ఇది కూడా ఆలోచించాలని కోరుతున్నాను. సెక్యూరిటీ ప్రొసీడింగ్స్ బాధ ఒకటి ఉంది. వీటిని ఆర్.డి.వో.కు ఇస్తున్నారు. ఆయన ఎక్కడో డివిజన్‌లో తిరుగుతూంటారు. పొలిటికల్ ఇన్‌ఫ్లూయెన్సునుబట్టి

వన్ సైడెడ్‌గా సెక్యూరిటీ ప్రొసీడింగ్సు పెట్టడం కూడా నరసరావుపేట తాలూకాలో చూచాము, సీలింగు బిల్లువల్ల కూడా ఆయనకే పని ఎక్కువ అవుతుంది. కనుక సెక్యూరిటీ ప్రొసీడింగ్సు మునిసిఫ్ మేజస్ట్రేట్స్‌కు మారిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అనేక చోట్ల కోర్టులకు బిల్డింగ్సు లేవు. బార్ ఎసోసియేషన్సుకు కూర్చోడానికి చోటు లేదు. మా గుంటూరు కోర్టులో ప్లీడర్లు కూర్చోవానికి కుర్చీలు కూడా లేవు. అక్కడ సబ్ కోర్టు పెట్టే ఆలోచన ఉంది ఈ సవరణలు ఆలోచించాలని కోరుతున్నాను.

Sri P. Basi Reddy :—I have already explained the object of the Bill and also the various provisions of the Bill The Bill has been drafted in consultation with the High Court and almost all the important provisions in the Bill have the approval of the High Court and these provisions have also been recommended by the Law Commission. Hon. Members have referred to the provision regarding pecuniary urisdiction; some members have expressed that the present provision is right some have said that it should not be increased and yet others have said that it should be further increased. Government have taken all factors into consideration and have decided upon the present provision The High Court also has recommended that provision and then the Law Commission also has approved it.

As regards vacation, the hon. Member has said that it should not be more than one month. What is provided in the Bill is that the vacation shall not exceed 2 months; so it may be one month, or 15 days or it may be 6 weeks So there can be no objection to the provision made in the Bill,

Mr. Nagireddy has suggested that in some districts we do not have district Munsiffs in all the taluks. It is only in three districts that the practice is there in the State and the Government is seriously considering to extend the Munsiff-Magistrate scheme to these three districts also as soon as possible,

As regards the proposal made by Sri Parasuram Naidu and Mr, Rao that the bill may be referred to a Select Committee or for public opinion, I feel that there is no need for any such reference because the provisions of the bill have been there for more than 10 years and it has been recommended by both the Law Commission and the High Court. So I feel that the few objections that have been raised by the hon. Members in respect of the provisions are not quite tenable. So I feel that the provisions of the Bill are right and are necessary in the interests of the public.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—జిల్లా కోర్టు హెడ్ క్వార్టర్స్‌లో వెకేషను జడ్జిలను వేపినట్లుగానే, తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో కూడా సబ్ జడ్జిని వెకేషను జడ్జిగా వేస్తే జిల్లా హెడ్ క్వార్టర్సుకు వెళ్ళే అవసరం తప్పుతుంది. దీనిని గురించి క్లారిఫై చేస్తారా ?

శ్రీ పి. బసిరెడ్డి :—అది అవసరం లేదు. అవసరం ఉన్నవారు వేసవి కాలంలో హైకోర్టుకు పోతున్నారు జిల్లా లెవెలులో ఈ వ్యవహారం తేల్చుకోవచ్చును కాబట్టి తాలూకా లెవెలులో వెకేషను జడ్జి కేవలం అనవసరం.

Mr. Deputy Speaker :—The question is :

"That the Bill be referred to a Select Committee of the House"

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That the Bill be circulated for eliciting public opinion thereon."

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is:

"That the Andhra Pradesh Civil Courts Bill, 1972 be taker into consideration."

The motion was adopted.

CLAUSES 2-4

Mr. Deputy Speaker:—The question is :

"That clauses 2 to 4 do stand part of the Bill."

The motion was adopted and clauses 2 to 4 were added to the Bill.

CLAUSE 5

Mr. Deputy Speaker :—The question is:

"In sub-clause (2) of clause 5 for the words 'ten thousand' substitute the words 'seven thousand five hundred.' "

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 5 do stand part of the Bill."

The motion was adopted and Clause 5 was added to the Bill.

CLAUSES 6 to 8

Mr. Deputy Speaker :—The question is:

"That Clauses 6 to 8 do stand part of the Bill."

The Motion was adopted and Clauses 6 to 8 were addde to the Bill.

CLAUSE 9

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) (ii) (a) for the words "fifteen thousand" substitute the words "ten thousand".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is:

"In sub-clause (1) (ii) (a) for the words "fifteen thousand" substitute the words "twenty thousand".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 9 do stand part of the Bill."

The Motion was adopted and Clause 9 was addde to the Bill.

CLAUSES 10 to 15

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 10 to 15 do stand part of the Bill".

The Motion was adopted and clauses 10 to 15 were added to the Bill.

CLAUSE 16

Mr. Deputy Speaker :—The question is :

"That in sub-clause (2) of the clause 16 for the words "ten thousand" substitute the words "seven thousand five hundred".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is ;

"That Clause 16 do stand part of the Bill".

The Motion was adopted and Clause 16 was addde to the Bill.

CLAUSE 17

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) (ii) (a) of clause 17 for the words "fifteen thousand" substitute the words "ten thousand".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) (ii) (a) of clause 17 for the words "fifteen thousand" substitute the words "twenty thousand".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 17 do stand part of the Bill".

The Motion was adopted and Clause 17 was added to the Bill.

CLAUSES 18 to 21

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 18 to 21 do stand part of the Bill".

The Motion was adopted and Clauses 18 to 21 were added to the Bill.

CLAUSE 22

Sri P. Basi Reddy:—Sir, I beg to move :

"In clause 22 for the words "as may be sanctioned" substitute the words "as may be declared as holidays".

Mr. Deputy Speaker :– Amendment moved.

Mr. Deputy Speaker :—The question is :

"In clause 22 for the words "as may be sanctioned" substitute the words "as my be declared as holidays".

The amendment was adopted.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 22, as amended, do stand part of the Bill".

The Motion was adopted and clause 22, as amended, was added to the Bill".

CLAUSE 23

Mr. Deputy Speaker :—The question is :

"That clause 23 do stand part of the Bill".

The motion was adopted and Clause 23 was add to the Bill

CLAUSE 24

Mr. Deputy Speaker :—The question is :

"Delete sub-clause (1) (i) of Clause 24".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 24 do stand part of the Bill".

The motion was adopted and Clause 24 was added to the Bill.

CLAUSES 25 to 31

Mr. Deputy Speaker :—The question is:

"That clauses 25 to 31 do stand part of the Bill".

The Motion was adopted and clauses 25 to 31 were added to the Bill.

CLAUSE 32

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) of Clause 32 delete the following—"or the Government.....Subordinate Judges".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) of clause 32, for the words "or the Government ..rank of a Subordinate Judge" substitute the words" at District Head quarters and Principal Subordinate Judges at other places".

"In sub-clause (2) (a) of cluase 32, for the word "concerned" substitute the words " and the court of Subordinate Judge as the case may be".

and

"In sub-clause (3) of clause 32, after the words "District Court" add the following "or the Court of the Principal Subordinate Judge".

The amendments were negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 32 do stand part of the Bill".

The motion was adopted and Clause 32 was added to the Bill.

CLAUSES 33 to 35

Mr. Deputy Speaker :—The question is :

"That clauses 33 to 35 do stand part of the Bill."

The motion was adopted and Clauses 33 to 35 were added to the Bill.

CLAUSE (1), ENACTING FORMULA & THE TITLE OF THE BILL

Mr. Deputy Speaker :—The question is :

"That clause (1), Enacting Formula and the Title of the Bill do stand part of the Bill".

The motion was adopted and clause (1), Enacting Formula and the Title of the Bill were added to the Bill.

Sri P. Basi Reddy :—I beg to move :

"That the Andhra Pradesh Civil Courts Bill, 1972 be passed".

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Civil Courts Bill, 1972 be passed".

The motion was adopted and the Bill was passed.

PRESENTATION OF THE REPORT OF THE REGIONAL COMMITTEE

re : THE ANDHRA PRADESH LAND REFORMS (CEILING ON AGRICULTURAL HOLDING) BILL, 1972.

Sri K. Rajamallu :—Sir, under Rule 184 of the Rules of procedure and the Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh Land Reforms (Ceiling on Agriculture Holdings) Bill, 1972.

Mr. Deputy Speaker : - Report presented.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill, 1972.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. జాయంట్ సెలెక్టు కమిటీ రిపోర్టును ముఖ్యమంత్రిగారు శాసన సభలో ప్రవేశపెట్టినప్పుడు వారు మూడు శ అమెండుమెంట్సు ప్రవేశపెట్టలేదు. ఈ సభను మభ్యపెట్టి యిక్కడ అమెండుమెంట్సు ప్రవేశపెట్టకుండా వారి నోటిగుండా రీజియనల్ కమిటీలో ప్రవేశ పెట్టినారు. కాబట్టి శ సభను అలక్ష్యము చేసినారు, నిర్లక్ష్యము చేసినారు సభ్యుల హక్కులకు భంగం కలిగించినారు. రాజమల్లుగారి రిపోర్టులో ఉంది After considerable discussion the Committee approved the Bill together with the Amendment moved by the Chief Minister to Clauses 3,5,7,8,10,14,23 and First and Second Schedules. వారి చేతిమీదుగానే మూవ్ చేసినారు. ఇక్కడ మూవ్ చేసి జాయంటు సెలెక్టు కమిటీ రిపోర్టును చర్చించిన తరువాత అక్కడకు పంపించి అమెండుమెంట్సుతో అక్కడికి పంపించి ఉంటే బాగుండేది. నేను అక్కడ ఉన్న స్టాట్యుటరీ బాడీ యొక్క అధికారాలను శంకించడం లేదు. ముఖ్యమంత్రిగారు శ సభను నిర్లక్ష్యం చేసినారు.

Mr. Deputy Speaker:—As a matter of fact, there is no point of order. This House is a sovereign body and it has got the right to overthrow the amendments.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ముఖ్యమంత్రిగారు సభానాయకుడుగా ఉంది యిక్కడ ప్రవేశపెట్టి అక్కడకు పంపించి ఉండాలి.

Mr. Deputy Speaker:—It is not necessary You can move the amendment and see that it is carried.

Sri P. Pulla Reddy:— It connot be overthrown according to the rules

Sri P. V. Narasimha Rao:— Sir, we need not discuss that contingency. That contingency is covered by rules very adequately. The point is we have now to proceed with this. Sir, with your permission, I beg to move that the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill, 1972 (as reported by the Regional Committee) be taken into consideration.

Mr. Deputy Speaker:—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్ష, జాయింట్ సెలక్టు కమిటీ నుంచి ఇక్కడకు వచ్చిన తరువాత ఇక్కడ కొంత సాధారణ చర్చ జరిగి, ఆ స్వరూపములోనే రీజినల్ కమిటీకి పంపించడము జరిగింది. అది రూల్స్ ప్రకారము చేశాము. అప్పుడు ఇక్కడ సవరించే సమస్య వుండనే వుండదు. అక్కడకు వెళ్ళిన తరువాత అక్కడ చర్చల సందర్భములో వచ్చిన సూచనలన్నింటిని దృష్టిలో పెట్టుకొని రీజినల్ కమిటీ వారు ఒక స్వరూపములో మార్చి కొన్ని మార్పులు చేసి, సవరణలు చేసి అంగీకరించి ఇక్కడకు పంపించడము జరిగించిని మనవిచేస్తున్నాను. ఆ సవరణలను గూర్చి క్లుప్తముగా మనవిచేస్తాను. రీజినల్ కమిటీ వారు చేసిన

అన్నింటికన్న ముఖ్యమైన నివారణ ఇదివరకు ద్రాక్ష తోటలు డ్రై క్రింద వచ్చేవాటిని మార్చి అనేక సభ్యుల సూచనలను అనుసరించి డబుల్ క్రాప్ వెట్‌లో చివరి దరగతిలో 18 ఎకరాలు వున్న సీలింగు పరిగతిలో చేర్చడము జరిగిందని మనవి చేస్తున్నాను. శిక్ష విధించే క్లాజులో 30 రోజులులోగా ఒక భూస్వామి తన భూమిని గూర్చి భోగట్టా యివ్వకపోతే శిక్ష విధించ వచ్చుననే దానిలో మార్పు తీసుకువచ్చి ఏదైనా కారణము చేత ఒక నెల లోపల దిక్లరేషను యివ్వకపోతే, అది ప్రభుత్వము సరియైన కారణమని అనుకొంటే దానికి ఆదనముగా గడువు యివ్వ వచ్చునని, ఆదనముగా ప్రభుత్వము యిచ్చిన గడువు లోపల కూడ యివ్వకపోతే అప్పుడు అది వర్తిస్తుందని ప్రత్యేకమైన గడువు యివ్వడము జరిగింది. జాయింటు సెలక్టు కమిటీలోనే దీన్ని గూర్చి అనేకమంది మాట్లాడారు. మన రైతులు చదువు కొన్నవారు కారు. అందువల్ల 30 రోజుల గడువు దాటితే కోర్టుకు ఎక్కించడమో, కేసు పెట్టడమో తప్ప వేరే మార్గము లేకుండా పోతున్నదని చెప్పడమువల్ల ఆ పరిస్థితిలో ప్రభుత్వము నిస్సహాయ స్థితిలో వుంటున్నది కాబట్టి ప్రభుత్వము ఒక అధికారమును తీసుకొనడము జరిగింది. ఏదైనా కారణము చేత భూస్వామి భోగట్టా యివ్వడానికి వీలు లేకపోతే ఇంకొక 10 రోజులో, 15 రోజులో పొడిగించి, ఆ లోపల చెప్పించుకొనే అవకాశమును కల్పించాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎన్ని రోజులు పొడిగిస్తారు ?

శ్రీ పి.వి. నరసింహారావు :—ఎన్ని రోజులు అయినా సరే. అన్నాము. పరిస్థితులను బట్టి పొడిగించడానికి ప్రభుత్వానికి అవకాశము వుండాలనే ఉద్దేశ్యముతో చేశామని మనవి చేస్తున్నాను. ముఖ్యమైనవి చెప్పాలంటే క్లాసిఫికేషన్సులోను, సాండర్డ్ హోల్డింగ్స్ నిర్ణయములోను రెండుముఖ్యమైన మార్పులు 10-54 ఎకరాలలోపలనే కొన్ని సవరణలు చేయడము జరిగింది. దానికి కారణాలు కూడ అక్కడ చెప్పడము జరిగింది. ఇక్కడ కూడ మనవి చేస్తున్నాను. ఇదివరకు మెట్ట వర్గీకరణలో 30, 36, 42, 48, 54 ఈ విధంగా 5 వర్గాలకు సంబంధించి గరిష్ట పరిమితి నిర్ణయించడము జరిగింది. కొన్ని ప్రాంతాలలో 1, 2 వర్గాలకు చెందిన భూములు వచ్చునని చక్కని వర్గాలకు చెందినవి రాలేదు. అది అప్పుడు చేసిన ప్రయోగాలవల్ల. రెండవ సర్వేవల్ల అటువంటి నిర్ణయము జరిగింది. 3, 3, 4, 4 జిల్లాలో వున్న మెట్ట భూమి అంతా కూడ 2 వర్గాలలోకే వస్తుందని మనము యిదమిద్ధముగా నిర్ణయించడము కూడ సాహసమే అవుతుంది. దానిని మార్చలేము. ఇప్పుడున్న వర్గీకరణను మార్చలేమని ఈ రెండు వర్గాలకు చెందిన భూమికి 4 ఎకరాలు ఎక్కువగా గరిష్ట పరిమితిని నిర్ణయించి 30, 40, 45, 50, 54 ఆ విధంగా వున్న 30-54 లోనే అడ్జస్టు చేయడము జరిగింది. నేను ఇక్కడ ఇదివరకు మనవిచేసినట్లు, నమ్మకము లేని నీటి వనరులు ... వాటిని అన్‌సర్టెన్ సోర్సెస్ అనవచ్చును. పిక్‌కేరియస్ అనేది వేరే నిర్వచనముతో వాడబడినది కాబట్టి దీనిని అన్‌సర్టేన్ అనండి. వాటిని గురించి జాయింట్ సెలక్టు

కమిటీలో ఒక నిర్ణయము చేశాము. క్లాజ్ 5 సోర్సెస్ ఆంధ్ర ప్రాంతములో వుంది. దానికి సమానమైన సోర్సెస్ తెలంగాణాలో రేపు ప్రవేశపెట్టబోయేవి వాటన్నింటికి కలిపి నిర్ణయము చేసినది. దానిక్రింద వున్న భూమి 12½ శాతము గరిష్ట పరిమితిలో ఎక్కువగా వుంటుందని ఇదివరకు నిర్ణయము చేశాము. రీవిసల్ కమిటీలో తెలంగాణా ప్రాంతానికి సంబంధించి కొన్ని ప్రాంతాలలో చిన్న చిన్న పంటల క్రింద కూడ డబుల్ క్రాప్ వెట్ అనేది నమోదు అయివుంది 3 నెలలకన్న ఎక్కువ కాలము నీరు వుండదు. వుంటే కూడ పారదు పంటలక్రింద డబుల్ క్రాప్ వెట్ వుండడము విడ్డూరముగా వుంటుంది. డబుల్ క్రాప్ వెట్ వుండడానికి అవకాశము లేదు. ఆనాడు సెటిల్‌మెంటు సందర్భములో వ్రాయించుకొన్నారు ఒప్పుకొని రెండు పంటలు చిన్న పంటలక్రింద పండడము సాధ్యము కాదని రీవిసల్ చేయించారు దానిని మార్చి ఈ చిన్న పనరుల క్రింద వున్న డబుల్ క్రాప్ వెట్‌గా నమోదు అయిన భూమి డబుల్ క్రాప్ వెట్‌గా వుండబోదని చెప్పాము. 12½ శాతము నుంచి 16½ శాతమునకు అంటే 1/6 వంతు పెంచడము జరిగింది. రాయలసీమ కాసనసభ్యులు డ్రాట్ ప్రాన్ ఏరియాస్ వెంటనే ప్రవేశపెట్టమని చెప్పారు. వాటి లిస్టు ఇందులో చేర్చడము మంచిదని చెప్పారు. దాన్ని గురించి ప్రయత్నము చేస్తున్నాము చివరకు దీనిలో చేర్చడానికి అవకాశము వుంటే చేస్తాము. లేకపోతే తరువాత ప్రవేశపెడతాము. డ్రాట్ ప్రాన్ ఏరియాస్‌లో 3 రకాల భూములకు మాత్రమే అవసరముగా గరిష్టపరిమితి నిర్ణయించాము. ఐ జె కె. కి మాత్రమే జరిగింది. డ్రాట్ ప్రాన్ ఏరియాస్, కరువు కాటకాలు వున్నచోట, తక్కువ వర్షము వున్నచోట బి. ఎ.చ్., ఐ. జె. కె. ఈ 3 తరగతులు ఏ తరగతికి చెందినప్పటికి దాని పరిస్థితి అంతే వుంటుంది కాబట్టి 3 తరగతులకు పెంచి తక్కిన రెండు తరగతులకు పెంచరాదనే ఉద్దేశముతో' ఏమి సబబు వుందని అడిగారు : బి. హెచ్. తరగతి భూములలో కొంతవరకు తేమను ఆపుకొనే శక్తి కలిగి వుంటాయి కనుక వర్షము తక్కువ వున్నప్పటికీ క్రింది తరగతుల భూములు ఎంత త్వరగా దెబ్బ తింటాయో అంత త్వరగా దెబ్బ తినవు అని చేరే మినహాయింపు యివ్వవలసిన అవసరము లేదని ఆనాడు అనుకొన్నాము రాయలసీమ సభ్యులు వారి అనుభవము అట్లా లేదని, వర్షాలు లేనపుడు వాటికి, ఓటో భేదము ఏమీ లేదని క్రింది 3 తరగతుల భూముల్లో పంట పండకపోతే, పై 2 తరగతులలో కూడ పంటలు వస్తాయనే నమ్మకము లేదని సెలక్టు కమిటీలో చెప్పారు. ఈ రెండింటిని సమన్వయము చేసి రెండుగా వర్గీకరణ చేసి పై రెండింటికి 12½ పెర్సంటు, క్రింది మూడింటికి 20 శాతము అదనముగా ఫిక్స్ చేయడము జరిగింది. ఇకపోతే ఫ్యామిలీ డిఫినేషన్‌లో ఏమి మార్పులు లేవు. ఇదివరకు వున్నటువంటిదే యిప్పుడు వున్నది, కాని ఒక చిన్న విషయము, స్త్రీలకు సంబంధించిన ఆస్తుల గురించి అందులో కొంత విశదీకరించడం జరిగింది. చాలా అవసరమని అనుకొన్నాము, ఎందుకంటే స్త్రీ పేర వున్నటువంటి ఆస్తి రెండు రకాలుగా వుండవచ్చు. ఒకటి ఆమెకు స్త్రీ ధనముగా యిచ్చినటువంటిది అయివుండవచ్చు లేదా ఏదైనా కారణము చేత జాయింటు ఫ్యామిలీలో వున్నటువంటి ఆస్తిలో కొంత భాగము ఆమె

పేర చేయించి వుండవచ్చు. యిట్లా రెండువిధాల ఆమె పేర ఆస్తి వుండడానికి అవకాశము వుంది. అయితే యిటీవల కొంతమంది ఏమని ఆలోచిస్తున్నారంటే ఆమెచేత ఒక స్టేట్‌మెంటు యిప్పించి యీ ఆస్తి నాది కాదు నా స్త్రీ ధనముకాదు యిది జాయింటు ఫ్యామిలీ అని అనిపించినట్లయితే యిక స్త్రీ ధనము ఆలోచన లేకుండా పోతుంది, అది మళ్లీ జాయింటు ఫ్యామిలీలో ఒకటిగా భావించి చేసుకోవచ్చనే ఉద్దేశముతో చెబుతున్నారు. అయితే సదుద్దేశమే కావచ్చు, కాని యిది గనుక చేస్తే, ఏ ఉద్దేశముతో అయితే స్త్రీ ధనముకు వేరే ప్రతిపత్తి అని పెట్టామో అది వమ్ము అయ్యే పరిస్థితి వస్తుందని బాగా ఆలోచించి ఒక ప్రిజమ్పషన్ రేజ్ చేయడం అయింది. స్త్రీ పేరగాని భూమి వున్నట్లయితే it will be presumed that she is the absolute owner of the property until the contrary is proved. అంతకన్న మనము చేయగలిగింది చట్టములో ఏమి లేదు. రేపు యినస్ట్రక్షన్స్ యిచ్చి ఈమె పేర ఎప్పుడు ఆస్తి వచ్చింది? అంతకుముందు ఎక్కడ వుంది? అని దాని పుట్టు పూర్వోత్తరాలు ఎనుగొంటే వెంటనే తెలుస్తుంది. అది స్త్రీ ధనము అవుతుందా, ఆమె ఆస్తి అవుతుందా, లేక జాయింట్ ఫ్యామిలీ ఆస్తి అవుతుందా అనేది తెలుస్తుంది. దానికి మొదట ఒక ప్రిజమ్పషన్ ఆమెకు అనుకూలంగా రేజ్‌చేసి చట్టములో పెడితే బాగుంటుండని అనుకొన్నాము, అది కూడా యిందులో పొందుపరచడం జరిగింది, స్త్రీ ధనానికి బిల్లులో ఒక ప్రతిపత్తిని ఏర్పించాము, స్త్రీ పేర ఆస్తివుంటే ఆమె ఆస్తిని యింటిలో కలిపి మనము పిరింగ్ అప్లయి చేసిన సందర్భములో ఆమె ఆస్తిని పూర్తిగా తీసుకోవడము గాకుండా ప్రోరేటాగా తీసుకొమ్మని యిదివరకు చెప్పాము. అయితే యీ నాడు స్త్రీ పేర వున్నటువంటి ఆస్తిని స్త్రీ ధనము కాదంటే యిది వర్తిస్తుండిగదా, అప్పుడు అది జాయింట్ ఫ్యామిలీ ప్రాపర్టి అవుతుంది. అంటే ఏ భయముతో, యింతో అంతో ఆస్తి వుండాలనుకున్నామో—ప్రైమినిస్టరుగారి వద్ద నిర్ణయము చేశాము. ఇతర అసౌకర్యాలు ఎన్ని వున్నప్పటికి, అది వుండాలని. మరి అది వమ్ము అవుతుంది, అయితే ప్రైమాఫేసియా ఏమి చెప్పామంటే ఆమె పేరవున్న ఆస్తి ఆమెది అని భావించబడిన ప్రిజమ్షన్ చేశాము. డిస్‌ప్రూఫ్ చేయడము అంటే ఆమె డిస్‌ప్రూవ్ చేస్తుందా యింకొకరు చేయిస్తారా అనేది వేరే సంగతి. She does not have to prove that it is not her property; but somebody else has to prove that it is not her property. అది చూడవచ్చు, అంతకన్న చట్టము చేసే సందర్భములో ఆమెకు చేయగలిగింది ఏమి లేదు. పోతే సరండర్ చేసే సందర్భములో ఏవీ సందర్భాలలో సరండర్ చేసినటువంటి భూమిని ట్రిబ్యునల్ నిరాకరించవచ్చును అనేది కొన్ని విపులంగా చెప్పడము జరిగిందని మనవిచేస్తున్నాను. ప్రాజక్టులలో మునిగిపోయే భూమిని గురించి పునరాలోచన చేయడం జరిగింది. జాయింట్ సెలక్టు కమిటీలో దాని గురించి ఆలోచించాము, కాని తరువాత రీజినల్ కమిటీలో పునరాలోచన జరిగి అక్కడ ఏమి అన్నారంటే అసలు ప్రాజక్టులలో వున్నటువంటి భూములకు తక్కిన భూములకు ఒక ముఖ్యమైన భేదము వుంది. ప్రాజక్టులో వున్న భూమి ఎట్లాగో మునిగిపోతుంది కాని ఆ భూమి యజమానులకు ల్యాండ్ యాక్విజిషన్ క్రింద వచ్చే నష్ట పరిహారము వస్తుంది. మనము ఏమి

చేస్తున్నాము, అందుకని ఒక సీలింగు పరిమితిని పెడుతున్నాము, అర్హులైన రైతులకు, యీ చట్టము ద్వారము పరిహారము యిస్తాము, కాని అలా పెరుగుతున్నటువంటి భూమి వుండదు, ఒక రెండు సంవత్సరాలలో అది పూర్తిగా లాండ్‌లెస్ అవుతారు. అందువలన అటువంటి భూమిని ప్రభుత్వము తీసుకునేటటువంటి ప్రాజక్టుల భూమిని భోగులు పట్టా, ఈ సంవత్సరంలో అనేక భూమిని పూర్తిగా కోల్పోతారు, ఉన్నా అది పెట్టి నిష్ట పరిమితి మార్పిడము ఆపడం గాని చెయ్యడం గాని అవుతుంది, సీలింగు ఎత్తివేయడం అవుతుంది, కాని అంతమన్న పెట్టే ప్రయోజనము లేదు, అందుకే మేము అంటే పెట్టే చట్టము తగ్గిస్తున్నాము ఆర్బిట్రరీగానే. భూమి మార్పిడి పరిమితి పెట్టడం సమంజసం లేదు Equity demands that such people should be treated differently కనుక దాని వర్తింపే లేకుండా చేయడం మంచిదని రీజనల్ దృష్టితో చూసాము, దాని గురించి సవరణ చేయడం జరిగింది ఇవి ముఖ్యమైన అంశాలు, ఎవరైనా క్లాజు బై క్లాజు వచ్చినప్పుడు చర్చించుకోవచ్చు, ఇప్పుడు దీని చర్చలు ఎత్తివేసి పాసు చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker: Motion Moved

(pause

Before I call Sri V Srikrishna to initiate the discussion, I am the amendments to Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) Bill, 1972 will be received upto 12-00 noon on 3rd September, 1972.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: —రేపు మధ్యాహ్నం వరకు అంటే ఎట్లా? ముఖ్యమంత్రిగారు చరిత్రాత్మకమైన బిల్లును పెడుతున్నామంటున్నారు, కాస్త టైము యివ్వండి .....

ఓన్లీ డిప్యూటీ స్పీకర్: —చాలా సేపు చేసుకు చ్చాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: —అమెండుమెంట్సు యివ్వడానికి రేపు సాయంత్రం వరకైనా టైము యివ్వకపోతే ఎట్లా? యిది చిన్న విషయముగాదు.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు: — ఇప్పుడు మళ్ళీ కొన్ని అమెండుమెంట్సు యివ్వడం అయింది.

Mr. Deputy Speaker: — It is upto 3.00 p.m. tomorrow.

Sri Ch. Parasurama Naidu: — A little bit improvement.

శ్రీ పి. సత్యనారాయణ: — ఎవరు రేపు మూడు గంటలవరకు టైము యిస్తున్నారు, ముఖ్యమైనటువంటి అమెండుమెంట్సును ముఖ్యమంత్రిగారు చూచి చేశారు, అందుకని యీ డిబేటును వాయిదా వేస్తే రాత్రికి పూర్తిగా స్టడీ చేసి రేపు అమెండుమెంట్సును మూవ్ చేయడానికి వీలు వుంటుంది, ఎందుకంటే క్రిటికల్ అమెండు

మెంబ్స్‌ను మూవ్ చేశారు, దయచేసి మీ యిబ్బందులను దృష్టిలో పెట్టుకోండి, ఆది వారము కూడా కూర్చుంటున్నాము, యిదే ప్రథమము అనుకుంటాను, .

మిస్టరు డిప్యూటీ స్పీకర్ :— ఆ విధంగా జరిగితే, చాలామంది సభ్యులు వున్నారు, ముఖ్యమైన బిల్లు అని మాట్లాడాలని... చివరకు తొందరపడవలసిన అవసరము పడుతుంది, అప్పుడు చాలామంది సభ్యులకు బాధాకరముగా వుంటుంది. There is no difficulty if we take up general discussion.

Sri B. Ratnasabhapathy :— I have one submission to make. Not as a point of order, Sir. We always follow May's Parliamentary procedure అటువంటప్పుడు సెలక్ట్ కమిటీకి పంపించేటువంటి బిల్లులో వున్న ప్రొవిజన్స్‌ను రిజర్వ్ చేయడానికి అవకాశము వుండి గాని మోర్ రిజిడ్‌గా చేయడానికి అవకాశములేదు, that is the convention followed all over the world, wherever there is Parliament. ఇంతవరకు యీ అసెంబ్లీలో 13 యియర్స్ of my legislature experience. We have never made the provisions more rigid, more detrimental to the interest of the people involved . సెలక్టు కమిటీలో చేసిందిగాని రిజినల్ కమిటీలో చేసింది గాని యిదివరకు వున్న కన్వెన్షన్స్‌ను we have left them at winds We have followed a different convention, a new convention which has never been established anywhere in a State or in any Parliament కావున యిది కొంచెము ఆలోచించమని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:— We are trying to establish a good convention. Where is the difficulty ? Let us take in that sense. If we are trying to establish a new convention . .

Sri B. Ratnasabhapathi:—It is my misfortune that I am sitting here and you are sitting there ; and I cannot question the observation you have made ; otherwise this observation which you have made is something rather I do not know whether I should call it bad ..... Unfortunately, I cannot swallow that observation. I do not know how many people in their heart of hearts sitting here, will characterise this Bill with the amendments that have come forward from the Regional Committee and from the Select Committee as 'good'. Let them follow their conscience and say that the amendments made in the Bill are good . .

Sri G. Rajaram :—Sri Ratnasabhapathi is not the conscience-keeper.

శ్రీ సి.వి.కె. రావు :— ఆమెండుమెంట్సు మూడు గంటలవరకూ తీసుకుంటామన్నారు. మనం తిరిగి రేపు నాలుగు గంటలకు సమావేశమవుతున్నాము. మేము ఒక గంట ముందుగా రావాలి. నాలుగు గంటలవరకూ అని పెట్టండి, ఎందుకంటె మేము ఇక్కడ ఐదింన్నర వరకూ ఉంటాము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఆఫీసర్సు అంతా శ్రీకరటరిగారు అపిట్టెంటు శ్రీకరటరి గారు అంతా ఇక్కడ ఉంటారు కదా.

(శ్రీ సి.వి.కె. రావు :— మేము నాలుగు గంటలకు సమావేశానికి వస్తాము, ఒకటిన్నరకు పోయి నాలుగుగంటలకు వస్తాము. కనుక నాలుగు గంటలకని పెట్టాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— నాలుగు గంటలకయినా నాకు ఇబ్బంది లేదు. I have conceded your demand. Amendments will be received upto 4 p.m. tomorrow.

(శ్రీ యన్. వెంకటరత్నం :— ఇంత తొందర ఎందుకో నాకు ఆర్థం అవడం లేదు ఇప్పుడు కొత్తగా అమెండుమెంట్సు వస్తున్నాయి. అవన్ని చదివి డిస్కస్ చేయడానికి ఫర్దర్‌గా కొన్ని మూవ్ చేయడానికి పైపుకావాలి. ఆదివారం మార్నింటు న్నామంచె ఎందుకు ఆదివారం కూర్చోవాలి ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— అది ఎప్పుడో డిసైడ్ అయింది. మీ పార్టి చెప్పారు.

(శ్రీ యన్. వెంకటరత్నం :— ఇంకొకరోజు అదనంగా కూర్చోవచ్చు. ఇది హిస్టారికల్ ఆక్టు. ఇంత హడావిడి ఎందుకు, రేపటినుంచి డిస్కస్ చేయవచ్చు.

(శ్రీ యం. నాగిరెడ్డి :— రేపు సాయంత్రం లోపల అమెండుమెంట్సు ఇచ్చే ట్లుగా ఉంచె బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—సరయిన సమయానికి రాకపోతే కష్టము. అవి ప్రెప్ కావాలి. You must also understand the difficulty of the office. Amendments will be received upto 4 p.m.

(శ్రీ బి. రత్నసభాపతి :— రేపుకూర్చుంటున్నాము. బిజినెస్ అడ్వయిజరి కమిటి డిసైడ్ చేశారు. You must give us some breathing space of time.

Mr. Deputy Speaker :— It is the B. A. C. that has taken the decision. I don't come into the picture.

Sri B. Ratnasabhapathi :—The B.A.C's decision has been cleverly dropped. The Land Reforms Committee's report brought to have this morning. I am not questioning your authority. You have inherent powers.

Mr. Deputy Speaker :—According to the procedure. The Civil Courts Bill ought to have come.

Sri B. Ratnasabhapathi :— This is a legislation that comes once in a way, once in 2 years or so, which we have to discuss very well in detail.

Mr. Deputy Speaker:— I will call for the B. A. C. to-morrow and decided if necessary.

(శ్రీ బి. రత్నసభాపతి :—Almost a complete day has gone. Why should we hustle up. ఇది నిన్న సాయంత్రం రావలసింది. నిన్న సాయంత్రం

రిజినల్ కమిటీ చేయవలసింది యీ రోజు ఉదయం కూర్చుకూడావలసింది ఇప్పుడు ఆరున్నర అయింది. ఒకటిన్నరగంటలు చర్చ పాగిస్తాము, రేపుకూడా చేయాలి. మూడుగంటలు డిస్కస్ చేయవలసింది ఉదయం అదిపోయింది. ఇప్పుడు ఒకటిన్నర గంటలుపోయింది అంటే ఫార్టిగా ఒక డే పోయింది ఇది ఇంపార్టెంట్ లెజిస్లేషను ఇప్పుడు ఒకటిన్నరగంట అన్నారు, రేపు ఒక రోజు అంటూ నీవు, పిలో చేస్తారు. Where is time for us ? When we are going to complete discussion. 1961 లో it took five days. This time you want to hustle up within two days can you hustle up this historic Bill.

శ్రీ కొండాలక్ష్మణబాపూజి (భువనగిరి) :— జాయింటు సెలక్టు కమిటిమెంబరు అబ్జక్టు చేయడం అన్యాయం. సెలక్టు కమిటిలో మెంబర్సు కానివారు అబ్జక్టుచేయవచ్చు నేమో కాని సెలక్టు కమిటిమెంబరు అబ్జక్టు చేయడం సరయిందికాదు

Sri M. Narayana Reddy :— One suggestion Sir. Since the House is likely to sit beyond schedule, it may be necessary to convene a meeting of the B. A. C. to-morrow.

Sri B. Ratnasabhapati :— I think the B. A C. should have been called in the morning itself we should have fixed some time for discussion.

Mr. Deputy Speaker :— This way, we are delaying our discussion.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— బిజినెస్ అడ్వయిజరికమిటీలో అనుకున్న సంగతి తమరు తెలుసు. యీ ఉదయంనుంచి చర్చించాలి. మరి అలాగచేయలేదు. ఇప్పుడు ఒకటిన్నర గంటలు చర్చించినందువలన ఏమీకాదు, రేపు ఉదయం.....

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఇప్పుడుకూడ యీ బిల్లుపయిన డిస్కషనుఉంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఒరిజినల్ డిసిషను ప్రకారంగా వాయిదా వేయాలని లేదు. ఇటువంటి డిసిషను మనం తీసుకోలేదు.

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్ష, యీ బిల్లుమొదట సెలెక్టుకమిటికి పోక ముందు యీ బిల్లులో ప్రమాదకరమయిన ప్రొవిజన్సు ఉన్నాయి ఇటువంటి చట్టం స్వాతంత్ర్యంవచ్చిన తరువాత ఇంత ప్రమాదకరమయిన బిల్లు ఏదీ రాలేదని చెప్పాము. కాని సెలక్టుకమిటీకి పోయినతరువాత అక్కడ అయినా చర్చ జరిగి కొంతమెరుగుచేసి వ్యవసాయ సెక్టారుకు మంచి రోజులువస్తాయని ఆశించాము, కాని సెలక్టు కమిటికి పోయినతరువాత అక్కడ జరిగినచర్చలు ముఖ్యమంత్రిగారు యీ బిల్లు ప్రవేశపెడుతూ చెప్పిన విషయాలు తమరు విన్నారు, సభ్యులంతా యేమిచెప్పినా ప్రశాంత వాతావరణంలో ఆ చర్చ జరిగే అవకాశం లేకుండాపోయిందని నేను చింతిస్తున్నాను; కేవలం యీ బిల్లులో ఉన్నటువంటి ప్రొవిజన్స్ అన్నింటిని దిగజారదీసి వ్యవసాయదారుని 25 సంవత్సరములనుంచి దేశానికి వెన్నెముక అయినటువంటి వారిని ఒక క్రిమినల్‌గా ఒక దుర్మార్గుడుగా, ఒక స్మగ్లర్‌గా చిత్రించి వాళ్లకు యే విధమైనటువంటి పనిష్

[illegible] production [illegible] Mr. Deputy Speaker [illegible] 70 per cent of the people are dependent on agriculture for their livelihood [illegible] production [illegible] It should be so distributed [illegible] అనిఅన్నారు అదే ఉద్దేశం అయితే అగ్రికల్చర్ సెక్టార్ నుం[illegible] నీరు గ్రీజు కోసకరాబిలిన ఆసరం అందుబా[illegible] 70 శాతం ఆధారపడిఉన్నారు 70 per cent of the population is now dependent on agriculture for their livelihood కాని అగ్రికల్చర్ ప్రొడక్షన్ [illegible] ఈ రోజున వచ్చే ఎటువంటి ఉత్పత్తి మొత్తం ఎగ్రిగేట్ నేషనల్ ప్రొడక్షన్‌లో [illegible] శాతమో ఆలోచన చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ రోజు 70 పర్సెంటుకంటె ఆధారపడినటువంటి అగ్రికల్చర్ అంశంలో వచ్చినటువంటి ఆదాయం అంతా కూడా only less than 30% of the total aggregate national product కంటె ధించింది దేశంలో ఉన్నటువంటి లక్షాధికారులకు ఆదాయాన్ని ఉత్పత్తిచేసే సాధనాలు అన్నీ కూడా రెండవ[illegible] చేతిలో ఆధారపడి ఉన్నాయి నూటికి 70 మంది ఆధారపడి ఉన్నటువంటి అగ్రికల్చర్ సెక్టారులో ఉందా లేకపోతే నూటికి 30 మంది ఉన్నటువంటి వాళ్ళ చేతులలో మిగతా 50 పర్సెంటు 50 కంటె యెక్కువ పర్సెంటు యీ రోజున వాళ్ళ చేతులలో వుండేది అటువంటప్పుడు ఈ ఆర్గ్యుమెంట్ 30 బి అండ్ సి కాన్‌స్టిట్యూషన్‌ను అవలంబిస్తూ యిది తీసుకువచ్చినామంటే హాస్యాస్పదంగా ఉంది It is fantastic, I am telling you Mr. Duputy Speaker అందుకని అక్కడ నేను అమెండ్‌మెంట్ ప్రపోజ్ చేశాను. 70% of the people are dependent on agriculture whose product constitutes only less than 5 % of the National product 30% of the people are now enjoying more than 70% of the National product. Therefore it is not true.

(శ్రీ ఎమ్. నానాదాస్ (నర్సాపూర్) - ఉపసభాపతిగారు 70 పర్సెంటు పాపులేషన్ అగ్రికల్చర్‌మీద డిపెండ్ అవ్వటంలో మీన్స్ ఆఫ్ ప్రొడక్షన్ యీ 70 పర్సెంటుకు సమానంగా ఉందనే అర్థం వచ్చేటట్లు మాట్లాడుతున్నారు. యీ 70 పర్సెంటులో యెంతమందికి ఎంత అగ్రికల్చర్ మీన్స్ ఆఫ్ ప్రొడక్షన్‌గా ఉంది అనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :—నానాదానగారు పార్లమెంటులో మొనుపగా ఉండేవారు. ఆయన చాలా తెలివైనవారు. నేను చెప్పదలచుకున్నది ఏమంటే సోషలిస్టు ప్రాపర్టీ ఓనర్‌షిప్ అమ్మాలి అనిగారు. Less than 1% of the aggregate National product is now in the hand of 7% of the people. దాన్లో సత్యమంగానీ లేదా? అని నేను చెప్పలేదు. దానిలో హేతువు ఎగ్జయిస్తున్నాయి. ఈ బిల్లువల్ల అందరికి సమానంగా యీ భూమి పంచుతున్నారా? Land is also considered to be an important means of production. Keeping by this legislation are we equalising the entire land between all the people who are going to till the land? It is not possible. Therefore there is no equalising as such. Therefore maladjustments .... ఈనాడు యీ రూరల్ సెక్టారులో కూడా మాల్ ఎడ్జస్టుమెంట్స్ ఉన్నాయి అంటే దానిని ఎడ్జస్టు చేయడమే యీ లాండ్ లెజిస్లేషన్ యొక్క ఉద్దేశ్యం not this sort of legislation నేను చెప్పేదేమిటంటే యీ రోజు more than 50% aggregate national product is concentrated in the hands of less than 20% of the people. Will Mr. Nanadas and others accept to this contention? Then in that case it is not true that by this legislation Article 39 B and C is going to be fulfilled. It is fantastic అందువల్ల యీ ఆర్టికల్ యేదైతే ఉందో అయితే చాలా అన్యాయం. By that Sir, I am not saying that I am against land reforms. నేను చెప్పేదేమంటే లాండ్ రిఫార్మ్స్ యే స్వరూపంలో ఉండాలి? ఇది మన రాష్ట్రంలోనే ఒక్క ప్రదేశంలోను చేయదలచుకున్నాము. ఇతర దేశాలలో పిషియాలో చాలా దేశాలలో తీసుకువచ్చారు. జపానులోకూడా తీసుకువచ్చారు. మొన్న ప్రధానమంత్రిగారు ఇందిరాకు పిచ్చిపట్టిందని ఎలక్షన్లను ఉద్దేశించి మాట్లాడుతూ జపాన్‌లో ఎంత లెజిస్లేషన్ తీసుకువచ్చారో చూడండి అన్నారు. దాని ప్రకారమన్న కొంతయినా తీసుకువచ్చారు. హంగ్రీలోకూడా తీసుకువచ్చారు. కాని మొక్కుబడి తీసుకుచ్చినాకాని మోడ్యులర్‌గా అనేవి ఒక రకమైనటువంటి పద్ధతిలో తీసుకురావాలి, అగ్రికల్చరల్ ప్రొడక్టివిటీని పెంచ్చు చేయాలనే ఉద్దేశంతో వారు తీసుకువచ్చారు. అటువంటి మాల్ ఎడ్జెస్టుమెంట్స్ లేకుండా తీసుకురావాలని అన్నామనుకొని యిటువంటి పీనల్ లా డ్రాకోనియన్ లా కాదని నేను మనవి చేశాను. మద్రాసువారు యాక్టు చేశారు. వారు చాలా హానెస్టుగా చేశారు They have not provided this clause dealing with Article 39 B and C యీవేళ యేదో లీగల్ కారణంగా ప్రొవైడ్ చేసినారేమోగాని దానివల్ల ఈ ఆర్టికల్ చూపినందువల్ల యింయలో ఉన్నటువంటి సారాంశం, ముఖ్య ఉద్దేశ్యం యీ బిల్లులో లేదని ఈ అగ్రికల్చర్ సెక్టారులో యిటువంటి అబ్జక్షన్స్‌ను మేము అమలు జరుపుట లేదని మనవి చేస్తున్నాను. తర్వాత మైసూరులో ఒక బిల్లు తీసుకువచ్చారు. మహారాష్ట్రలోకూడా తీసుకువచ్చారు. వారు ఒక ప్రొవిజన్ పెట్టారు. 12 వేల మంది సంపన్నులని యింకొక సెక్టారులో అగ్రికల్చర్‌లో కాకుండా యిలాంటి విధంగా చాలా ఆదాయం వస్తూ వుంటే అటువంటివారికి అగ్రికల్చర్ లాండ్ ఉంచడానికి వీలులేనటువంటి ప్రొవిజన్ వారు బిల్లులో పెట్టారు. మనము వీళ్లేనా లట్లా పెట్టమూ? కేవలం అగ్రికల్చరిస్టుగా ఉండాలని మనము పెట్టలేదే. ఇంకోచోట వాళ్ళకు ఆదాయం వచ్చి అగ్రికల్చర్‌ను

హోల్డింగ్ పెట్టినట్లుగా మనము చేయడం లేదు కదా. అసలు ఆ హోల్డింగ్ పెట్టినవాళ్లను ప్రివైల్ చేయడం లేదుకదా. ఆర్టికల్ 19 ఎ (1) (ఎఫ్) ని ఏ విధంగా కోర్టులో అర్థం కావడంలేదు. అట్లాగే మునారాష్ట్ర ఎక్టులో 71 వేల రూపాయలు రిజర్వేషన్ యింకొకరికంగా వారికి ఆదాయం వస్తూ ఉండే అయిదు ఎకరాలు అగ్రికల్చరులో ఉండడానికి వీలులేదని అగ్రికల్చర్ లాండ్ ఉండడానికి వీలులేదని వాళ్లు ప్రొవైడ్ చేశారు దానిని ఎందుకు ప్రొవైడ్ చేయలేదని అడుగుచున్నాను అక్కడ యేమిటో వారు అంచనాలు అట్లాగే ఉంచారు. యే విధంగా నంపాదించినా దాని గురించి సీలింగ్ ఉండకూడదు కాని అగ్రికల్చర్‌కు మాత్రం సీలింగ్ ఉండాలని ఏ ప్రాతిపదికతో మేము అనడం లేదు. అది మీరు తీసుకువచ్చారు. అర్బన్ ప్రాపర్టీ యిది ఎంతవరకు సమంజసమో ఉండకూడదని యే లాండ్ ఉండకూడదని ఆర్డినెన్సు జారీ చేయమని చెప్పి ఈ అర్బన్ ప్రాపర్టీ అన్నది యీ సీలింగ్ తీసుకువచ్చేటటువంటి అధికారం మనకు ఎందుకు మొత్తంకు ఉంది, స్టేట్ లెజిస్లేచరుకు ఉంది కాని ఎంట్రీ ఎన్నో మోడల్ ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? Why is it we have recommended to the Central Government that such a legislation should be done by them? I do not understand యెందుకు మనము చేయవలసి వచ్చిందని నేను అడుగుచున్నాను. ఈరోజు అర్బన్ ప్రాపర్టీస్ ఉన్నవారు అర్బన్ యేరియాస్‌లో ఉన్నటువంటి ధరకు ఇవ్వడానికి ప్రయత్నిస్తులు వాళ్ళ చేతులలో ఉండి యీ ప్రభుత్వం పీక్కతినుకునే పులులాంటి వాళ్ళ చేతులలో ఉంది కనుక వాళ్లను ముట్టుకోకుండా వాళ్లకు ఎంతైనా ఆదాయం పొందే అవకాశం యిస్తున్నారు. నోరులేనటువంటి ఎన్నో వీక్‌గా ఎక్స్‌ప్లాయిట్ అయిపోతున్న అగ్రికల్చరిస్టుకి ఈరోజున ఏమైనా చేయాలనైనా ఆలోచించాలనుకొంటున్నారు. నేను మాట్లాడుతున్నదానిలో వ్యతిరేకించడం కాదు కాని ఎటువంటి రిపోర్ట్స్ కావాలి అన్న దానిని గురించి నేను మాట్లాడుతున్నాను. ఈ బిల్లులోని కొన్ని ముఖ్యమైన అంశాలను మాత్రమే నేను తమ దృష్టికి తీసుకువస్తాను. ఇప్పుడే చీఫ్ మినిస్టరుగారు చెప్పినట్లుగా ప్రధానమైన డబుల్ వెట్ లాండ్ అన్న దానిని గురించి మాట్లాడారు. కొన్ని శతాబ్దాలుగా ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన సిస్టమ్‌లో ఎంజాయ్ చేసినటువంటి హక్కులకి ఒక డిఫనిషన్ ఇవ్వడమే అయింది. బ్రిటిష్‌వారు మొట్టమొదట సర్వే అండ్ సెటిల్‌మెంట్ చేసినప్పుడు కూడా డిఫనిషన్స్ యిచ్చారు. ఈరోజు ప్రతి విషయంలో కూడా డెఫినిషన్స్‌కు సంబంధించిన వ్యవహారం ఎక్కడ వచ్చినా ఆ డిఫినిషన్స్ పైననే ఆధారపడి జరుపుతూ వచ్చినారు. లాండ్ రెవెన్యూ కానీయండి, టరమ్ ఫిక్సేషనులో కానీయండి దీనికంటే ముందు వాటిలో అన్నిటిలోకూడా మనం ఆ డెఫినిషన్స్‌పైన ఆధారపడుతూ వచ్చినాము. కాని ఈరోజు వాస్తవిక విషయాలకు సంబంధం లేకుండా ఏ విధమైన డెఫినిషన్స్ కావాలంటే ఆ విధమైన డెఫినిషన్స్ చేయడం జరిగింది. ఇదివరకు ఉన్న క్లాసికల్ డెఫినిషన్స్ మనలి చేయడం చాలా అన్యాయం. రైత్వారీ సిస్టమ్ మొట్టమొదట ఏర్పడినప్పుడు ఎటువంటి డెఫినిషన్ ఇచ్చినారో తమ దృష్టికి తీసుకువస్తాను. As a rule all lands are classified under two

general and (a) wet and (b) dry. In some Districts a third class of land namely, Garden lands, is also recognised. Wet lands which in all ordinary circumstances have an unfailing source of water for two crops are registered as double crops అధ్యక్షా, దీన్లో క్లియర్ గా చెప్పారు. అన్ ఫెయిలింగ్ సోర్స్ ఆఫ్ వాటర్ ఉంటేనే డబుల్ క్రాప్ గా తీయమని చెప్పారు. దీంలో పెరెన్నియల్ సోర్స్ ఆఫ్ వాటర్ అన్న పదాన్ని ఉపయోగించి అటువంటి గవర్నమెంటు సోర్స్ ఉన్నప్పుడే ఎరి ఓబుల్ వెట్ గా పరిగణించాలని అన్నారు. కాని మొట్ట మొదట 5 సంవత్సరాలు, 3 సంవత్సరాలు అని మన బిల్లులో పెట్టారు ఎరువాలే నెలైన్ కమిటీకి పోయిన ఎరువాలే 6 సంవత్సరాలలో సీజీపాడుదల జరిగిన ఎరువాలే అది వెట్ అవ్వారు. దానివల్ల వచ్చిన లాభం ఏమిటో నాకు అర్థం కాలేదు సీలింగులో ఎంత పీటుంకే అంత తగ్గించాలన్నటువంటి ఉద్దేశం మీరు ఉన్నప్పుడు ఒక రేషనల్ బేసిస్ వదిలేసి ఎన్నో ఏళ్ళుగా ఎరినాబిన్ చెప్పిన సిద్ధాంతాన్ని వదిలేసి ఈ రోజు పొలిటికల్ భావాలు ఇక్కడ తీసుకొచ్చి పెట్టి కనీసం సెంట్రల్ లాండ్ రిఫార్మ్స్ కి వీరు ఇచ్చిన గైడ్ లైన్స్ అయినా తీసుకోకుండా హోల్డింగ్స్ని మీరు డిటర్మిన్ చేస్తున్నప్పుడు డెఫినిషన్ను కూడ మీరే సృష్టించారు. ఇంతకంటే అధోగతి మరొకటి లేదు మొదట బిల్లులో ట్రిబ్యునల్స్ ఒక రకంగా ప్రొవైడ్ చేశారు సెలక్ కమిటీలో వారు డిస్కషన్ జరిగింది అప్పుడు దానిని మళ్ళీ మార్చారు సెలెక్ట్ కమిటీకి పోయినంత మాత్రాన అక్కడ ఉన్న క్లాజుని మరీ దిగజారుడుగా చేసే సాంప్రదాయం ఎక్కడా లేదు బ్రిటిష్ సాంప్రదాయాన్ని మనం అనుసరిస్తూ బిల్లులో ఉన్న ప్రొవిజన్స్ను సెలెక్ట్ కమిటీ కాంవెలిసైజ్ చేయాలిగాని దాన్ని మరీ రిజిడ్ చేయడం అనేది కొత్త సాంప్రదాయం అటువంటి సాంప్రదాయం మనం ఈ అసెంబ్లీలో అనుసరిస్తున్నాం. ఈ ధోరణిలోనే ఎనుక అసెంబ్లీ జరిగితే ఏ పరిస్థితికి దారితీస్తుందో అర్థం కాదు. దాదాపు ప్రజాస్వామికానికి మనం తిలోదకాలు వదిలే పరిస్థితి కలుగుతుందా అని అనుమానం కలుగుతోంది. ట్రిబ్యునల్ కి మొదట డిప్యూటీ కలెక్టరును అధ్యక్షుడుగా చేసి ఇద్దరు ఇతర సభ్యులతో ట్రిబ్యునల్స్ను ఏర్పాటు చేయాలి అన్నారు దీనికి మేము అభ్యంతరం చెప్పినాము ఈ బిల్లులో చాల పీనల్ క్లాజెస్ ఉన్నాయి. రైతును ఒక విధమైన క్రిమినల్ గా దొంగగా ద్రోహిగా చిత్రించేదిగా ఉంది ప్రతి అక్షరముకూడా అదానికి వ్యతిరేకముగా ఉన్నటువంటి ప్రొవిజన్స్ ఉన్నాయి. కేవలం ఈ బిల్లులో ఉండే ప్రొవిజన్సే కాదు, హిందూ లా అంతా కూడా దీనిపైన ఆధారపడి ఉంది చాల సెంట్రల్ ఏక్ట్స్ దీనికి సంబంధించి ఉన్నాయి. అటువంటప్పుడు ఈ ట్రిబ్యునల్స్లో ఉన్న సభ్యులకు చట్టం అంతా సంపూర్ణంగా తెలిసి వుండాలి మైసూరు మద్రాసు రాష్ట్రాలు కేవలం ఒక మున్సిఫ్ మాజిస్ట్రేటును, లేకుంటే సబ్-జడ్జినో ట్రిబ్యునల్కి అధ్యక్షుడుగా చేసి ఒకే మెంబరు ట్రిబ్యునల్ను ఏర్పాటు చేశారు. మనకు ముగ్గురు మెంబర్స్ ఉంటారు. అక్కడ ఒక్కడే మెంబరు ఆ ట్రిబ్యునల్కి అధ్యక్షుడుగా ఉండి వ్యవహారం అంతా నడుపుతాడు. మద్రాసు ఏక్టు ప్రకారం ఆధరైజ్డ్ ఆఫీసర్ వుంటాడు. గవర్నమెంటు ఆధరైజ్ చేసిన రెవెన్యూ

అఫిషియల్ మొత్తం పిటిషనరు తరఫు నుంచి ఎవిడెన్సు లిచ్చిన రిప్రజెంటు చేసి అక్కడ వున్న వ్యవహారాలు అన్నీ ట్రిబ్యునల్ చూసింది. ఇంప్లీడు రైతు యింకో వైపు ఆఫీసరు పీళ్ళిద్దరి వ్యవహారాలు నిశితంగా ట్రిబ్యునల్ చైర్మన్ తీర్పు యిస్తాడు. అదే పద్ధతిగా మెయింటు నేను ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. కనుక ట్రిబ్యునల్ చైర్మన్ అనేవాడు జుడీషియల్ ఆఫీసరు అయి వుండాలి, లేకపోతే న్యాయం ఎగబడే ప్రమాదం వుంది. ఎవరైతే వున్నవారు గవర్నమెంటు తరఫున రిప్రజెంటు చేస్తారు వున్న వారిని అంతా క్రోడీకరించి ఆ పైల్స్ అన్నీ అతడే ట్రిబ్యునల్‌గా ఉండడానికి వీలు లేదు. ప్రాసిక్యూటర్ అతనే ఎప్పటి ఆఫీసరే అయితే ఎంత న్యాయం జరుగుతుందో ఆలోచించండి. ఎగ్జిక్యూటివ్‌నుంచి జుడిషియరీ విభజించబడాలి అనేది కారణం యిదే. ఆ కారణాలే ఇక్కడ కూడా వర్తిస్తాయి పెద్దన్ కమిటీలో యిచ్చిన ఎవిడెన్సు ఆ క్కడ ఉన్న ప్రొవిజన్సును చెరుగు పడలేదు గాని మరీ అన్యాయంగా లేదు. అంతే కాదు అక్కడ జరిగిన చర్చలు చూస్తే అసలు ఏమైనా న్యాయం జరుగుతుందా అని అనుమానం కలుగుతోంది. అక్కడ జరిగిన చర్చ ఏ పద్ధతిలో జరిగిందో కూడా పొలిటిక్లీ కరెక్టుగా లేదు. మేము చేసే చట్టాలు రిఫార్మ్సును జాగ్రత్తగా అమలు పెట్టేవాళ్లు కావాలి. మీకు సంబంధించిన మనుష్యులు అక్కడ కూర్చుని మీకు వ్యతిరేకమైన మనుషులకు వ్యతిరేకం చేసి వారిని ఒప్పించే దృష్టితో పోయే మనుషులు ఆ ట్రిబ్యునల్‌లో ఉండాలని ఇక్కడ ఒక అభిప్రాయం వచ్చింది. చర్చ జరిగింది. ఆ అభిప్రాయం వెలిబుచ్చిన తరువాత ఈ రోజు మన ముందు ఉన్న ఎమెండెడ్ ప్రొవిజన్ చూడండి. పెద్దన్ కమిటీలో చైర్మన్‌గా ఉన్న చీఫ్ మినిస్టరుగారు పెట్టిన కమిటీలో నేను చెప్పిన అభిప్రాయం కొంతవరకు తీసుకొని of the rank of judicial officer or qualified to be a Judicial Officer అని వ్రాశారు అంటే జుడిషియల్ ఆఫీసర్ కాకపోయినప్పటికీ ఒక నాన్ ఆఫీషియల్‌ను, పొటెన్షియల్‌ను, ఇక్కడ ట్రిబ్యునల్‌కి ఛైర్మన్‌గా వేయడానికి ఈ రోజు అమెండుమెంటులో తెచ్చారు అంటే కేవలం ఇక్కడ అసెంబ్లీలో పొలిటికల్ వ్యూస్ ఎక్స్‌ప్రెస్ చేయడంకోసమే రిజర్వేషన్ కాలేదు. ఈనాడు పొలిటికల్ భావాలు అనేవి అడ్మినిస్ట్రేషన్‌లోగూడా దిగుతున్నాయి. ఇకమీదట అడ్మినిస్ట్రేషన్ ఇదివరకు వున్న అడ్మినిస్ట్రేషన్‌లా ఉండడానికి వీలులేదు కేవలం ఒక పొలిటికల్ పార్టీకి సంబంధించిన మెషినరీగా పార్టీ యంత్రాంగంగా తయారయ్యే దుర్మార్గమైన పరిస్థితికి దిగుతోంది. ప్రజాస్వామ్యానికి మంచిరోజులు లేవు అని నేను హెచ్చరిస్తున్నాను. అందువల్ల ఈ ట్రిబ్యునలులో కాంగ్రెసుపార్టీ వారుగాని, కమ్యూనిస్టుపార్టీవారుగాని ఎవరయినా పుంటే వారు వాళ్ళ పార్టీ వాళ్ళకు కన్వెషన్ చూపడానికి అవకాశం వుంది. వాళ్ల పార్టీ వ్యక్తులకు కావలసిన పేట్రనేజ్ చూపించడానికి అవకాశం ఉంది. న్యాయం జరగడానికి అవకాశం లేదు. ట్రిబ్యునల్స్ సెలెక్టు కమిటీలో జరిగిన చర్చలను అనుసరించే ఏనుక కాన్‌స్టిట్యూట్ అయినట్లయితే ఇక న్యాయం ధర్మం, కాన్‌స్టిట్యూషను చట్టము యిదివరకునుంచి గౌరవము, మర్యాద

అందా మంటగలిసి పోతుంది. కేవలం ఒక పార్టీకి సంబంధించిన యంత్రాంగంగా ఎయారు అవుతుంది. వాళ్ల పార్టీకి సంబంధించిన అభిప్రాయాలు ఉంటాయి. ఎగరా పార్టీలకు మాత్రం ఏదైనా న్యాయం జరుగుతుందనికి వీలు లేదు. రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ప్రొవైడ్ చేశారు. ఇది చట్టమైన తరువాత 1971 జనవరి 24 వ తేదినుంచి కేసులు అమలులో పెడుతున్నారు. లంబాడీ టాల్లో ఒక డిసిషన్ వుంది. ఈ చట్టము యొక్క ప్రొవిజన్స్ లిస్ట్ కూడా ఆ రోజునుంచి కమేటులోనికి రాక ఆ రోజు ఏమైనా ట్రాన్సాక్షన్ జరిగి ఫ్రాడ్ ఏమన్నా అయినా బాధ అనిపిస్తే ఆ అమ్మినవాని మనస్సులో ఏం దురుద్దేశం ఉంది అన్నది ఆలోచన చేయాల్సి వస్తుంది. ఇంతవరకు అటు నుంచి మెషినరీ గిమ్మిక్ ఏమిటో చేశారో నాకు తెలియలేదుగాని అది ఎట్లా వీలు అవుతుందో నాకు అర్థం కావడం లేదు. ఏ పర్పస్ ఉందని ఏటిపిటేట్ చేసి అట్లాంటి ట్రాన్సాక్షన్ చేసిపుంటే ఆ ట్రాన్సాక్షన్ for the purpose of this legislation will be null and void. అని ఉండాలి గదా అనే అభిప్రాయము చెప్పారు. ట్రిబ్యునల్స్ గురించి ఇప్పుడే చెప్పాను. అటువంటి ట్రిబ్యూనల్స్‌లో, ఇటువంటి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో యీ క్లాజులకు ప్రమాదము వీలిచ్చినట్లుగా ఉంటుందో ఆలోచించండి. దీనివలన ఎవరికైనా న్యాయము, ధర్మము జరుగుతుందా అని నేను ప్రశ్నిస్తున్నాను. కేవలం అర్బిట్రరీగా ఒక డిసిషన్ ఇస్తే, ఆడ కాంట్రరీ కాదనడానికి ఎట్లా అవకాశము ఉంటుంది? ఈ ట్రాన్సాక్షన్ this has been done in anticipation of the Act, అని అంటే అది కాదనడానికి ఎట్లా వీలుంటుంది? It is purely a matter of opinion and the judge has every right to express an opinion and if that judge is a political man he will certainly express his opinion in a political manner. కనుక, ఎగరా పార్టీలకుగాని, ఏగతా ప్రజలకుగాని సంబంధము లేనటువంటి ఇటువంటి న్యాయము ఎట్లా అవుతుందనేది ఆలోచించాలి. మొన్న పెలెక్టు కమిటీ కూర్చొనే ముందుగానే పేపర్లో ఒక న్యూస్ వచ్చింది. ఒరిస్సా లెజిస్లేచర్, క్యాబినెట్ కూడా అటువంటి ప్రొవిజన్ ఉండాలనే ముందు ఆదేశించింది. తరువాత క్యాబినెట్ దీని ఔచిత్యసాధ్యాన్ని ప్రమాదాన్ని ఆలోచించి, ఆ రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు కాల్చివేశారు. ఆర్డినెన్సు తీసుకువచ్చినా మనమాదిరిగా చాళ్లు తీసుకురాలేదు. మనమాదిరి మే, 2 నుంచి ఏ ట్రాన్సాక్షన్ జరిగినాగాని అది నల్ అండ్ వాయిడ్ అనేటటువంటి ఆర్డినెన్సు ఏ రాష్ట్రప్రభుత్వమూ తీసుకురాలేదు. రాబోతున్నటువంటి బిల్లులో ఇటువంటి ప్రొవిజన్సు ఉండకూడదని, రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఉండనవసరంలేదని వాళ్లు తీసిపారేశారు. నేను ఆ న్యూస్‌పేపర్ లోది చదివి చూపించాను, కాని ఆ న్యూసుకు ఏమి వెలిడిటీ ఉన్నదన్నారు. దీనికి వేలిడిటీ లేదు. వాళ్ల ఒపీనియన్సుకు, వాళ్ల అధికారములో ఉన్నటువంటి టీత్‌కు తప్ప. ఆ తరువాత దీనికి సంబంధించి ఒక చిన్న కౌంటరీ చదువుతాను. ఇది మద్రాసు యాక్టులో కొద్దిరోజులు వాళ్లు రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇచ్చినందువలన, హైకోర్టులో ఇచ్చినటువంటి జడ్జిమెంటులోని భాగము ఇది .. "In such a case, transactions which took place at the time when this Act was considered to be invalid, are affected, a

liberal view will have to be brought to bear in respect of those transactions and the matter dealt with in such manner. To put it in a different way, provisions of this Act should not be enforced in relation to such transactions with a view to invoke penalty or forfeiture, the reason being that at the time the transactions were entered into bonafide on the view rightly held that the Madras Act of 1961 was not then in force since the Act contains many penal provisions, this amounts to a penal law hit by Article 20 of the Constitution of India. మన యాక్టులో పేనల్ ప్రొవిజన్సు చాలా ఎక్కువగా ఉన్నాయి వాడు ఫైన్ చేస్తే, జరిమానా ఇన్ని వేలు, వాడిని రెండు సంవత్సరాలు ఉన్నాయి ఎట్లాగు యీ బిల్లు యాక్టు అయిన తరువాత కోర్టుకు పోతుంది ఈ ప్రొవిజన్సు హైకోర్టులోను, సుప్రీం కోర్టులోను కంటెస్టు చేయగలుగుతారు అప్పుడు ఏ ధమ్మెనా ఎడిమెంటు వస్తుందో తెలియదు. కాని, తెలిసి తెలిసి ఇట్లాంటి ప్రొవిజన్సు ఎందుకు పెట్టాలని? మొదటి నుంచి, ఎట్లాగు యీ కాన్‌స్టిట్యూషన్‌లో ఇది వేలిడ్ కాదని; ఇది సస్టెయినబుల్ కాదని. అట్లాంటప్పుడు ఇంతటి పీనల్ క్లాజస్‌ను ఎందుకు పెట్టవలసివచ్చిందని అడుగుతున్నాను. ఆ తరువాత చీఫ్ మినిస్టర్‌గారు ఇప్పుడు చెప్పారు. డిక్లరేషన్ ఆఫ్ హోల్డింగ్స్, ఆ రిటర్న్సు చట్టము అయినతరువాత గెజెట్‌లో నోటిఫై చేసిన తేదినుంచి 30 రోజులలో ప్రతి రైతుకూడ, ఎవరెవరికి సీలింగుకు పైన ఆస్తి ఉంటుందో వాళ్లు ఈ రిటర్న్సు ట్రిబ్యునల్‌కు సబ్మిట్ చేయాలని ఉన్నది. అట్లా సబ్మిట్ చేయకపోతే ఏమవుతుంది అనేది ప్రశ్న. నేను అడుగుతున్నాను. అనేకమైన యాక్సు ఉన్నాయి. ఇన్‌కంటాక్సు యాక్టు ఉన్నది, సేల్సుటాక్సు యాక్టు ఉన్నాయి, సెంట్రల్ ఎక్సైజ్ యాక్టు ఉన్నాయి దేశములో ఎన్నో చట్టాలు ఉన్నాయి. రేపు రోజు కోట్లకొలది వ్యాపారము చేసేటటువంటి వ్యాపారస్తులు ఉన్నారు వాళ్లు ఆ టాక్సస్ ఎగవేడ్ చేస్తే, అరియర్సు కట్టకపోతే, వారిని ఏమిచేస్తున్నారు? ఈరోజు పేర్లో వచ్చింది, దాదాపు 6 వేల కోట్లు అరియర్సు నిలబడిపోయినాయని. వాళ్లకు ఏమి పనిష్‌మెంటు ఇస్తున్నారు? వాళ్లను పీవిధంగా చూస్తున్నది ప్రభుత్వము? వాళ్లను దేవుళ్లుగా చూస్తున్నది వాళ్లకు నమస్కారాలు పెడుతున్నది వాళ్లు టాక్సస్ ఎగవేసినందువలన వాళ్లకు ఏలాంటి శిక్షలేదు. వాళ్లకు శిక్ష వేయడానికి వీలులేదు. వాళ్లు చాలా పెద్ద మనుష్యులు. కాని 30 రోజులలోనో, 60 రోజులలోనో ఒక ఇల్లిటరేట్ రైతు, నిరక్షరాస్యుడు, తన లెక్కలను తయారుచేసుకోలేకపోవటువంటి మనిషి, 60 రోజులలో తనఆస్తి డిక్లేర్ చేయకపోతే, అతనికి రెండేళ్లు శిక్ష లేక రెండు వేలు ఫైను, లేక రెండూ కలిసి వేయడం జరుగుతుంది. ఈ విషయంగురించి ఒకసారి ఆత్మపరిశోధన చేసుకోండని గౌరవసభ్యులందరిని తమద్వారా అడుగుతున్నాను. ఈనాడు మన ఆర్థికవ్యవస్థ అంతా వారిమీద ఆధారపడి ఉన్నది, అటువంటివారు ఈరోజు ఇంతటి ఘోరమైన శిక్షకు అర్హులవుతున్నారు. అటువంటి పరిస్థితి ఎందుకు కల్పించాలని? మనప్రక్కన ఉన్నటువంటి రాష్ట్రాలలో ఏమిచేస్తున్నారో కూడ చూడకుండా ఎందుకు ఈ విధంగా చేయాలి? మద్రాసు యాక్టులో 90 రోజులు ఉండింది. మైసూరు బిల్లులో అసికూడ తీసివేశారు. అటువంటప్పుడు యీ రాష్ట్రములోని బిల్లులో ఇంత ఘోరమైన ప్రావిజన్ చూపించారు ఈ రోజు రైతుకు తరము అంటే ఏమో తెలియదు. మరి యీ

తరాన్నీ కాల్కులేట్ చేసుకొని లాను సీలింగులో ఉన్నాడో లేదో చూసుకోవాలి. వీటన్నింటికి కారణమేమిటి ఆధారపడకపోవడం వుంటుంది రైతు. ఆ కారణమేదేదుస్తూ పెడుతున్నారు తర్వాత చిన్నచిన్న రివిన్యూ ఆఫీసియల్స్ ఎంతవరకైనా అందరికి లెక్కలు వాళ్ళకి కుట్టడమైనా చూసుకోకపోతే రైతుకు బైయస్ పంపించే పరిస్థితి చాలా చేతుల్లో వున్నది ఇటువంటి పరిస్థితులలో 30 రోజులని అంతకుమించి మేము ఎందుకు పెట్టకపోయినా పెట్టకూడదా అని మేము చెప్పాము ఈ బాధ్యత రైతుమీద కాకుండా, యూ అన్ని రికార్డ్స్ చేయాల్సినటువంటి పంచాయతీ మీద ఎందుకుపెట్టకూడదు? ఎందుంటే ఇవన్నీ కరప్షన్‌చేతిలో ఉన్నాయి, రైతుచేతిలోలేవు. రైతుచేతిలో ఒక్క రిజిస్టర్డ్ డాక్యుమెంట్ తప్ప మరేమి ఉండదు ఇటువంటి సందర్భంలో ఆ రైతు ఇవన్నీ సేకరించి 3 రోజులో సబ్మిట్ చేయ బోలే శిక్షార్హుడవ్వాడు ఇది ధర్మమా, న్యాయమా అని అడుగుతున్నాను ఆ తిరువాల సర్ప్లస్ లాండ్సు అన్నారు. సీలింగు 10 ఎకరాలు, 15 ఎకరాలు పెట్టండి, ఒక రేషనల్ బేసిస్‌మీద పెట్టండి ఇర్రేషనల్ బేసిస్‌మీద పెట్టారు కాని యీ సర్ప్లస్ లాండ్‌మీద వున్న అప్పు ఎవరుతీర్చాలి? తరువాత కాంపెన్సేషన్ విషయంలో ఇప్పుడు ఇచ్చినటువంటి బిల్లులోగాని, సెలెక్టు కమిటీ రిపోర్టులోగాని, తర్వాత రీజిస్ర్ కమిటీలోగాని, కాంపెన్సేషన్ గురించి ఏమీప్రస్తావన జరగలేదు. సెలెక్టు కమిటీలో ఎంతజరిగినా, వాళ్లు ఉన్నటువంటి పొజిషన్‌లో ఒక ఇంచ్‌కూడ కదలడానికి వీలులేదన్నారు చీఫ్ మినిస్టరుగారు. కాంపెన్సేషన్ ఇంతకంటే ఎక్కువ ఇవ్వలేమన్నారు లాండ్ అక్విజిషన్ యాక్టు ప్రకారం ఎన్నో మామూలు పర్పస్ కోసం లాండ్ అక్వయిర్ చేసినప్పుడు, ఒక హరిజన కాలనీ కట్టాలంటే లాండ్ అక్వయిర్ చేయాలి, ఒక ప్రాజెక్టు కట్టాలంటే లాండ్ అక్వయిర్ చేయాలి. ఒక ప్రాజెక్టుక్రింద భూమి సబ్మర్జు అవుతుందంటే లాండ్ అక్వియిర్ చేయాలి ఈవిధంగా ఒక కామన్ పర్పస్ కోసం, ఒక కామన్ గుడ్ కోసం లాండ్ అక్వయిర్ చేసినప్పుడు ఏమో మీరు మార్కెట్‌వాల్యూ ఇస్తున్నారు. కాని ఇక్కడికి వచ్చేటప్పటికి అది కామన్ పర్పసుకు, కామన్ గుడ్‌కు అయినప్పటికి ఇక్కడ మాత్రము డిఫరెన్సు స్టాండర్డ్సు అప్లయి చేస్తున్నారు ఆ ఎమౌంట్ ఎంత నెగ్లిజిబులో దీనిని బట్టి చూస్తే అర్థం అవుతుంది మద్రాసు రాష్ట్రం నెట్ ఇన్‌కంపైన బేస్‌చేసుకొని వాళ్లకు కంపెన్సేషను యిచ్చినది. మైసూరు రాష్ట్రం నెట్ యిన్‌కంపైన బేస్ చేసి యిస్తున్నది మహారాష్ట్ర ఒరిజినల్ యాక్టు ప్రకారం లాండ్ రెవిన్యూ బేస్ చేసినప్పటికి 150 మంచి 200 క్లైమ్ మల్టిపుల్స్ యిచ్చినది. అదే విధంగా మిగతా రాష్ట్రాలన్నీ నెట్ యిన్‌కం పైన బేస్ చేసుకొని లాండ్ తీసుకొన్నప్పుడు కూడ వారికి ఉపాధి ఉండేటట్లు లేక యింకోఉపాధి చూసుకొనేటట్లు మార్గం చూపిస్తున్నారు సర్ప్లస్ లాండ్ తీసుకుంటున్నారు దీనిపైన ఉన్న ఎన్‌కంబరెన్సు ఏమి అవుతుంది? ఎన్‌కంబరెన్సు కూడ రైతుకు పోతుంది దీనిపైన వచ్చిన అమౌంటును యివ్వబోయినట్లు ఎనకంబరెన్సు అడ్జస్టు చేస్తారు లేకపోతే మిగతా రెసిడ్యుయల్ లాండ్ పైన ప్రాపర్

కావడానికి అవకాశం యిస్తున్నది ఇది నా అభిప్రాయమని అని చెప్పదలుచుకున్నాను. ఈ రోజు రైతు యొక్క పరిస్థితి చాలా [illegible] The investment standard is that fiduciaries ought to buy bonds for their children. ఇది మన అందరికి తెలిసినటువంటి [illegible] ఎండర్స్ కాంపాక్ట్ యిచ్చేటటువంటి [illegible] యింటరెస్టుతో, యింటరెస్టు మినహాయించి చేసేటటువంటి [illegible] యిస్తున్నారు. ఆ [illegible] హిప్ అయిపోతున్నాయి. ఎందరో [illegible] ఆవసరాలకు నిలబడుతున్నది ఈ ఫ్లోర్ లో ఏ [illegible] తప్ప యింకేమీ లేదు పెద్దవాళ్ళు [illegible] చేస్తూ వచ్చినారు రైతు దగ్గర నుంచి [illegible] గవర్నమెంట్ తీసుకోవటాన్ని [illegible] అని ఆడిగుతున్నాను మినిస్టర్స్ ఏ పిక్చర్ [illegible] ప్రభుత్వం వాటి దగ్గరకు [illegible] మినిస్టర్ [illegible] కాంపౌండ్ యింటరెస్టుగా మార్చి రైతును [illegible] మినిస్టర్ [illegible] ప్రభుత్వం రెడు [illegible] మటుకు అన్ని చకాచకీ చేస్తున్నది సర్ప్లస్ లాండ్ తీసుకొన్నప్పుడు దానిపైన అయిన ఎన్కంబరెన్సు లీర్చేదానికి, ఇ కోలంగా చేసేవాటి ప్రభుత్వం బాధ్యత తీసుకోవడానికి అవసరం లేదా అంటే [illegible] ఇప్పటి వీదో చేస్తామని చెప్పుతున్నారు గా దానికి సరైన ఆన్సర్ యివ్వటంలేదు ఈరోజు మన ఆంధ్రరాష్ట్రం [illegible] లాండ్ రిఫార్మ్స్ బిల్లులో కంపెన్సేషన్ పడమే లేదు రాబోయే [illegible] తీసుకున్నదానికి వీదో [illegible] చెప్పారు ఆక్షాజులో రెండు ఉన్నాయి. ఆ [illegible] బేసిస్‌లో బాండ్స్ యిస్తారు. కొంత కాష్‌లో యిస్తారు లేక గవర్నమెంటుకు ఎంత తోస్తే అది యిస్తారు దీనిపైన యింటరెస్టు కూడ గవర్నమెంటు ఎంత యివ్వదలచుకుంటే అంత యిస్తుంది అందులో అన్నీ కూడ వాళ్ళే ఉంచుకొన్నారు వేగ్‌గా పెట్టారు. స్పెసిఫిక్‌గా యింత ఆమౌంట్ యిస్తారు. యింత కాష్ యిస్తాము యింత యింటరెస్టు యిస్తానే ఏదం యింతవరకు పెట్టలేదు. హైకోర్టులో కూడ దీనికి సంబంధించి ఒక జడిమెంట్ యున్నది. R C Cooper vs Government in Bank Nationalisation Case దానిలో ఒక జడిమెంటు యిచ్చారు

If the law seeks to convert the compensation determined into a forced loan or to give compensation in the form of a bond of which the market value at the date of expropriation does not approximate to the amount determined as compensation, the Court must consider whether what is given is, in truth, compensation which is inadequate or that it is not compensation at all By giving to the expropriated owner compensation in bonds of the face value of the amount determined, maturing after many years and carrying a certain rate of interest, the Constitutional guarantee is not necessarily complied with

ఇదుగో ఫిగరిగా చెప్పారు నేను ఎంత వరకు ఎంత వాల్యూ యున్నదో నాకు తెలియదు కొనేటప్పుడు ఎంత యిచ్చేవారో ఎంత మీరు యిచ్చే అమౌంట్ మొత్తం ఒక చోట యిస్తే ఎంత వరకు ఎంత వరకు చూసుకోవడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు కంపెన్సేషను అమౌంట్ అన్ని రెక్కలు వేసి మాత్రమే అందరికి మిగిలేది ఏమీ లేనటువంటి పరిస్థితులు చాలా లేటెస్ట్‌గా ఉన్నాయి. ఆంధ్రాలో రెసిడ్యుయల్ లాండ్స్ లా పోరాయి. ఆ టెనురల్ రీ యిచ్చే అమౌంట్ చాల కొద్దిగా ఉంటుంది. అందుకని చాంస్‌గా యిస్తే ఆ బాండ్స్ ఎ చేయాలి. కాబట్టి యింకో ఒక ఉపాధి చూసుకోవడానికి ఉంటుంది ఇన్‌ప్రింకోర్సు జడ్జిమెంట్‌ను బట్టిగాని, న్యాయకోర్టు గాని మరొకలాగా చూసుకోవటానికి బాండ్స్ మూలంగా యిస్తే ఫోర్స్‌డ్ లోన్ అవుతుంది. అందుచేత యిటువంటి న్యాయం, ధర్మం కాదని యిదివరకే తెలియ జేశాడు అది అయినా ఒకసారి ఆలోచన చేస్తారా అని నేను సెలక్టు కమిటీలో చెప్పాను. ఇప్పుడు కూడా చెప్తున్నాను ప్రెసిడెంట్‌ను అడ్రస్ చేస్తూ ప్రైమ్ మినిస్టరుగారు లాండ్ రిఫార్మ్స్ గురించి చెప్పారు మీరు జపాన్ గురించి ప్రత్యేకమైన ప్రస్తావన చేశారు. నేను ఆర్డినెన్సు అన్నాను చీఫ్ మినిస్టర్‌గారు రిప్లయి యిచ్చేటప్పుడు ప్లీజ్ జపాన్‌లో చాల డ్రాస్టిక్ లాండ్ రిఫార్మ్స్. చాల ప్రోగ్రెసివ్ లాండ్ రిఫార్మ్స్ పెట్టినమాట నిజమే వారు రెండున్నర ఎకరా నుంచి 5 ఎకరాల మధ్య లిమిట్ చేసి పెట్టారు. కాని వారు లాండ్ తీసుకొన్నవానికి, లాండ్ ఓనర్స్‌కు ఎటువంటి కంపెన్సేషన్ యిచ్చేసారో ఒక తడవ చీఫ్‌మినిస్టర్ గారిని విచారించుకొనవలసిందిగా కోరుతున్నాను. జపాన్‌లో ఫుల్ కంపెన్సేషన్ ఆఫ్ ది మార్కెట్ వాల్యూ యిచ్చారు అదేవిధంగా తైవాన్‌లో యిచ్చారు. అదే విధంగా కొరియాలో యిచ్చారు మూడు దేశాలలో ఏ విధమైన పరిస్థితి జరిగిందో నేను చెప్తున్నాను మన దక్కన్ రాష్ట్రాలలో యిచ్చారు మద్రాసులో నెట్ యన్‌కం టెనిస్ చేసుకొని వారు కంపెన్సేషన్ యిచ్చారు మైసూరులో వారు బిల్లు ప్రవేశ పెట్టగానే స్టేట్ రీకంపెనెబెన్ చేయకోతున్నారు. ఒక్క ఆంధ్రరాష్ట్రంలోనే కంపెన్సేషన్. యిటువంటి పద్ధతిలో ఎందుకు యివ్వవలసి వచ్చినదో నాకు అర్థం కాలేదు పెనాల్టి క్లాజ్ గురించి యిదివరకే చెప్పాను This is the most draconian provision of the whole Bill దానిలో రెండు సంవత్సరములు జైలు చెప్పారు. మైసూరు రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి బిల్లులో వారు ఎంత పెద్ద నేరం చేసినా గాని 100 రూపాయలనుంచి 500 రూపాయలవరకు ఫైన్ వేస్తున్నారు. మద్రాసు దానిలో 100 రూపాయలు ఫైన్ వేస్తున్నారు. మహారాష్ట్ర దానిలో 100 రూపాయలు లేక 500 రూపాయలు ఫైన్ వేశారు భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ బిల్లు ప్రవేశపెట్టినా గాని ఈ పెనాల్టి ప్రొవిజన్‌కు సంబంధించి జైలుకు పంపించే ప్రొవిజన్ ఎక్కడా పెట్టలేదని మనవి చేస్తున్నాను. ఇది సెలక్టు కమిటీలో వారిని కోరుకున్నాము. ప్రాదేయపడ్డాము రైతును ద్రోహిగా ఒక దొంగగా జైలుకు పంపించే పరిస్థితి పెట్టడం అన్యాయం. ఇది ద్రోహం. ఇంతవరకు గౌరవ చెప్తున్నటువంటి మర్యాద గౌరవం అంతా ఒక తడవ మంటగలిపి [illegible]

కను ఈ ప్రొవిజన్ లీసినేయమని అడుగుతున్నాను. ఇంకొకటి ఏ రంగంలో కూడ యిటువంటి ప్రొవిజన్ పెట్టలేదు ఇది పెట్టడం అన్యాయమని చెప్తున్నాను. క్లాసిఫికేషన్ చేశారు ఇది మొట్టమొదట బిల్లు పెట్టినప్పుడు ఒ క్లాసిఫికేషన్ చేశారు. దీనిని బేసిస్ చేసుకొని ఈ క్లాసిఫికేషన్ చేశానని ఆ రోజు ఆయిగాను ఆ రోజు 12 ఎకరాల నుంచి 18 ఎకరాంపారకు డబుల్ క్రాప్ పెట్ అన్నాడు. 30 నుంచి 54 ఎకరాల వరకు నాలుగు తరగతులుగా డైగ్రిలాంస్ను విడదీశారు. దీనిని ఆధారం చేసుకొని చేశారని ఆ రోజు అడిగాను. పెట్టేటటువంటి ఆదాయం గురించా, మరే రకమైన ఆదాయం ఆధారం చేసుకొని చేశారంటే అసెంబ్లీలో చెప్పలేదు. సెలక్టు కమిటీలో కూడ చెప్పలేదు. ఎనిమి మొట్టమొదట నుంచి లాండ్ రిఫారమ్స్ పైన కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలు ఉండేవి ఒక ఎకనమిక్ హోల్డింగ్ చేయాలి. ఏ మనిషి దగ్గర అయినాగాని ఎకనమిక్ హోల్డింగ్ కంటె ఎక్కువగా ఉంటే అది లాగుకొని మిగతావారికి re-adjustment, maladjustment in the rural sector అని యిదివరకే చెప్పాను ఎకనమిక్ హోల్డింగ్‌కు ముంచి ఎవరిదగ్గర అయినాఉంటే తీసుకొని తక్కువ ఉన్నవారికి లేని వారికి యిచ్చి ఒక విధమైన న్యాయాన్ని ధర్మాన్ని స్థాపించాలి. గ్రామీణ ప్రాంతాలలో అనే ఉద్దేశ్యంతో లాండ్ రిఫారమ్స్ కన్‌సీవ్ చేశారు. అంతకంటె మరి యింకేమి లేదు శ్రీ రోశయ్య మొట్టమొదట బిల్లులోనే చాల తక్కువగా యున్నది. అది ఎకనమిక్ హోల్డింగ్ కాదు. అక్కడ వచ్చేటటువంటి ఆదాయం సరిపోదు. ఒక కుటుంబం డీసెంట్‌గా గౌరవంగా, అనెస్తుగా బ్రతకడానికి అవకాశం లేనటువంటి పరిస్థితిలో పెట్టారు. అది ఒకటే మా అబ్జక్షన్ అని ఆ రోజు చెప్పాను దేనిని ఆధారం చేసుకున్నారు? ఆదాయాన్నా? ఆదాయమైనట్లయితే ఎంత వస్తుందని అనుకుంటున్నారో చెప్పమన్నాము. సెలక్టు కమిటీలో దీనిపైన చాలా డిస్కషన్ జరిగింది. అక్కడ వెంకటసుబ్బయ్యగారి రిపోర్టు తీసుకొచ్చి పెట్టారు. తమరిని నేను ఒ విషయం అడుగుతున్నాను, ఇక్కడ వున్న సభ్యులందరిని కూడ అడుగుతున్నాను. ఆ వెంకట సుబ్బయ్యగారి రిపోర్టులో ఏమి వుంది? దానినిండా ఆ కమిటీ వారి చరిత్ర వ్రాశారు. మొట్టమొదట 1850 సంవత్సరం నుంచి ఏ విధంగా చూ రైత్వారీ సిస్టమ్ అనేది డెవలప్ అయినదీ వ్రాశారు. ఆ తరువాత ఆనంరామన్ కమిటీవారు తమ నివేదికలో ఏమి చెప్పారో వ్రాశారు. ఆ తరువాత, ఎం. టి. రాజుగారి రిపోర్టును ప్రస్తావించి, అందులో వ్రాసినది వ్రాశారు. అంతేగాని, వారు స్వయంగా చేసింది ఏమీ లేదని నిరూపణ చేసుకున్నారు ఈ రోజున, ఎం. టి. రాజుగారేదో సిఫార్సు చేశారని, భూ సంస్కరణలకు సంబంధంలేని విషయాన్ని ప్రస్తావించి. దానివి ఆధారంగా చేసుకుని యీ ప్రొద్దు చేస్తున్నారు. ఇది కేవలం అన్యాయమని మనవి చేస్తున్నాను. అసలు ఎం. టి. రాజు కమిటీని ఎందుకు ఎప్పాయింట్ చేశారు? అన్నదికూడా మనం ఆలోచించాలి. ఆ రోజున లాండ్ రెవిన్యూ రేషనలైజ్ చేయడానికని, హైకోర్టువారు సుప్రీం కోర్టువారు యిచ్చిన జడ్జిమెంటును—అంతకుముందు వారు చేసిన చట్టంకొరకు వారు ఎం. టి. రాజు కమిటీని ఎప్పాయింట్ చేశారు. వారు దేశంలో వున్న పరిస్థితులు

లాండ్ ఎఫార్మ్స్‌కు సంబంధించిన దృక్పథంతో ఒక రిపోర్టు యిచ్చారు. కాంప్రహెన్సివ్ సర్వే ఒక్కొక్కరూ యిచ్చిన ఒక్కొక్క గైడ్ లైన్స్‌ను ఒక్కటిలో పెట్టుకుని, ఎక్కడో ఎవరో చేసిన దాన్ని రిజల్యూషన్‌ను దృష్టిలోకి తీసుకొని వారు రికమెండేషన్స్ చేశారు కాని లాండ్ ఎఫార్మ్స్‌కు సంబంధించి వారు ఏమీ రికమెండేషన్స్ చేయలేదు నేను మనవి చేస్తున్నాను ఇటువంటి దాన్ని ఈ రోజున తీసుకువచ్చి వెంకటసుబ్బయ్యగారి రిపోర్టు అంచెల్ది కేవలం చీఫ్ ఎనిసర్‌గారు కలెక్ట్ చేసిన రిపోర్టు పొలిటికల్‌గా ఒక ఉద్దేశంతో, ఒక స్పెసిఫిక్ పర్పస్‌తో కాంగ్రెసు పార్టివారిని చైర్మన్‌గా వేసి, వారి దృక్పథానికి సరిపోయిన ఒక మేజర్ రిపోర్టును, ఫ్రేమ్‌ఆఫ్ రిపోర్టును తీసుకొచ్చి దానిని ఆధారం చేసి పెట్టుకుని, ఈ రోజున రేషనలైజ్ చేస్తున్నామని యిక్కడ చెప్పడం చాలా హాస్యాస్పదం It is a most fantastic thing and it does more harm to the rural sector. That is all I can say.

శ్రీ వి పాలవెల్లి (చోడవరం) —అధ్యక్ష, గౌరవనీయులైన మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మొట్టమొదట మనం చర్చించడం, తరువాత జాయింట్ సెలెక్టు కమిటీ, ఆ తరువాత తెలంగాణా రీజినల్ కమిటీ వారు చర్చించడం, వారి సిఫార్సులతో సహా యిప్పుడు యీ రోజున యీ బిల్లు మన ముందు వున్నది ఈ బిల్లుపైన వివిధ దృక్పథాలతో కూడిన వ్యక్తులు, లేక పార్టీలు వివిధమైన వాదాలు చేయడంలో వింతేమీ లేదని నేను అభిప్రాయపడుతున్నాను కాని ఒక సాంఘిక ప్రయోజనాన్ని ఉద్దేశించి సమాజములో వున్నటువంటి ఎగుడుదిగుడులలో మార్పు తీసుకురావాలని, ఒక రకమైన సాంఘిక విలువలతోనే ఒక విప్లవాత్మకమైన మార్పును శాంతియుతంగా తీసుకురావాలనే ఉద్దేశ్యంతో, ఆశయంతో యీ బిల్లు ప్రవేశపెట్టబడినదనే విషయం స్పష్టంగా మన కందరికీ తెలుసు, ఇందులో ఎంతవరకు కృతకృత్యులయ్యారు ? అందరికీ సమానంగా పంచుతున్నారా ? మీ చేతిలో వేళ్ళన్నీ సమానంగావున్నాయా ? అనేటటువంటి వితండ వాదనలు చేస్తే సమాధానం దొరకదు యుగయుగాలనుంచి, తరతరాలనుంచి సమాజములో అగాధంలో ఒకరు వుంటే, అంబరసుబితములో మరొకరువుంటే ఈమధ్యవున్న విపరీతమైన అంతరాన్ని తొలగించడానికి ఒకవిధమైన ప్రయత్నం చిత్తశుద్ధితో మనం చేస్తున్నామా, లేదా ? ఈ ప్రయత్నంలో మనం ఎంతవరకు కృతకృత్యులయ్యామనేది భావికాలమే వారు చెప్పవలసిందే. అందుకు ఇది ప్రథమసోపానం మాత్రమే ఇది సంపూర్ణమైన శాసనం కాదు, పరిపూర్ణమైన విధానం కాదు. మనం ఒక డైరెక్షన్‌లో, ఒక దృక్పథంతో ప్రయాణం చేస్తున్నాం. ఆ దృక్పథానికి అనుగుణంగా మనకున్న చట్టాలలో మార్పులు తీసుకురావలసి ఉంటుంది. ఆ విధంగా, యీ బిల్లుపై జాయింట్ సెలెక్టు కమిటీలో అనేక విషయాలు క్షుణ్ణంగా, కూలంకషంగా పరిశీలించి కొన్ని మార్పులు తీసుకురావడం చాలా సమంజసంగా కనిపిస్తున్నది. కేవలం రైతులయొక్క శ్రేయస్సు దృష్ట్యా—యిక్కడ రైతు అనే ప్రయోగానికి, భూస్వామి అనే ప్రయోగానికి చాలా తేడా వున్నది. ఎవరిశయితే భూమి

వుంటుందో, ఆ హెచ్చు మొత్తంపై వారు స్వాధీనంలోనుంచి వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం లేకుండా ఉంటుందో, అటువంటి హెచ్చుగావున్న భూమిని బోల్డింగ్స్ తీసుకని, భూమిలేని పేదలకు యివ్వాలనే సంకల్పంతో చేస్తున్న ప్రయత్నం, ఇక వారికి కాంపెన్‌సేషన్ యిచ్చేవిషయంలో గణనీయమైన వ్యత్యాసం వుంటుంది. ఇది ఎంతో హెచ్చుగానే యిచ్చేదానికి ప్రయత్నం చేసినట్లు స్పష్టంగా కనబడుతున్నది.

తరువాత, బోల్డింగ్స్ విషయంలో మూడ మార్పు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం యీ భూమి తీసుకురావాలని, దీనిని సమర్థించడం అందరూ ఆమోదించ

u divided Hindu family consisting of members entitled under that law to share in the property on a partition thereof and includes a group of persons a group of such members who declare themselves to be joint in estate, and family unit means in the case of undivided Hindu where a spouse or spouses, such individual spouse or spouses and their minor sons and their unmarried minor daughters, family' ఇక్కడ ఈ రెండు విషయాలూ వున్నాయి. జాయింట్ ఫా ' పార్టిషన్ అంటే కుటుంబాన్ని విడదీయడం అంటే ఆ జాయింట్ ఫ్యామిలీలో మేజర్ సన్‌కున్న షేర్‌ని తో లెక్కలు అవి ము ం లు బి యూనిట్ ఏర్పాటు చేయాలని ఒప్పుకోవడం జరుగుతుంది. అదేవిధంగా ఇండివిడ్యువల్ ఫ్యామిలీ యూనిట్ అంటే we have completely ignored them for the time being. I request you to consider that aspect regarding joint sons in case of individual family units తండ్రి ఇక్కడ ఫా ' యూనిట్ డిఫైన్ చేసి, అయిదుగురుకంటే ఎక్కువుండే వన్‌షిఫ్ట్ కుటుంబాలు ఎంచుకున్నాం. ఆ రకంగా ఆలోచిస్తే ఒక కుటుంబంలో ముగ్గురు తండ్రి ఇద్దరు కొడుకులు 20 ఎకరాలు వుండవచ్చు ఆ కుటుంబంలో తండ్రి, ఇద్దరు మేజర్ సన్స్ ఇద్దరు మైనర్ సన్స్ వుంటే, మొత్తం నలుగురు అవుతారు, ఆ నలుగురికి జాయింట్ ఫామిలీలో. ఆస్తిలో హక్కు ఉంటుంది, వాళ్ళందరు ఇరవై ఎకరాలు వాడు పంచుకుంటారు మేజర్ సన్ అయిదెకరాయా సీలింగులోనే వుండి, వాటితో మొక్కు సంబంధం లేదు; ఇ గిలిన 15 ఎకరాలో సీలింగు పదెకరాలూ తీసివేస్తే అయిదెకరాయి అక్కడ ఉంటుంది అదే పరిస్థితిలో ఒక ఫాదర్, మేజర్ సన్ వుంటే పదెకరాలోపు వుంటారు. అక్కడేమీ ' గడ్డు, కాబట్టి ఫామి మెంబర్సు ఎక్కువగా వున్నప్పుడు, వారికి బెనిఫిట్ ఇవ్వాలనుకున్నప్పుడు యీ రిస్థితిని ఎట్లా సాల్వ్ చేయాలో ఆలోచించమని కోరుతున్నాను. రుణాల విషయమైతే, ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు తొందరగా ఆ సౌకర్యంగలుగజేస్తే బాగుంటుంది. ఇది మానవతకు సంబంధించిన సమస్య, ఆ దృక్పథంతో ఆలోచిస్తారని అనుకొంటున్నాము. ఈ అవకాశ ' చ్చినందుకు నేను నమస్కారాలు చెబుతూ, యింతటితో నెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):—ఈ బిల్లు చట్ట రూపం ధరించబోతున్న తుది దశలో ఉన్నాము. ఇప్పుడు ఒక వాస్తవం మాత్రం చూడవలసివుంటుంది. సామాజిక అవసరాలకోసమే ఏ బిల్లు అయినా, ఏ మార్పు అయినా తీసుకురావడం జరుగుతుంది. ఈనాడున్న సామాజికావసరం అందరికి తెలిసినదే. మన జనాభాలో ముఖ్యంగా గ్రామీణ జనాభాలో 47 శాతం మంది ఏ భూమీలేక అచ్చం లెక్కల కష్టం మీదనే ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులున్నారు వారిలో కొందరికి ఒక ఎకరం లోపు భూమి మాత్రమే ఉండి వుంటుంది. మొత్తం జనాభాలో నగంమంది వ్యక్తుల నేతిలో వున్న భూమి 1 37 పర్సంటు మాత్రమే ఇది నేషనల్ సర్వే ఆఫ్ హోల్డింగ్సువారు ఇచ్చిన లెక్క. 2.5 ఎకరాలు పై బడి వున్నవారు సమాజంలోని మొత్తం జనాభాలో 47 పర్సంటు మాత్రమే ఉన్నారు. వారి నేతిల్లో వున్న భూమి 80.7 శాతం. పదెకరాలకు పైబడిన కమతాలు కలవారు జ

వారి చేతిలో వున్న భూమి 65 పర్సెంట్ కాదు అనేది ఒప్పుకొని సాధనాలలో ముఖ్యమైనది ప్రజల జీవనానికి ఎంత అవసరమైన వస్తువులు కొనడంలో యాజమాన్యం ఉన్నది. దుర్వినియోగం అభివృద్ధి అవుతూ అని చెప్పుకొంటోంది. వ్యవసాయోత్పత్తులను అరికట్టేటి చర్యలు చేయడంలో ఉన్న ముఖ్యమైన అంశాలలో వున్న లోపాలు కూడా కొన్నిసార్లు గోళ్ళరులు గోతులతోనే తెలుస్తూ వున్నాయి అనేటటువంటి గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ పార్టీలు ఎంచి చేతులతోనే ఎన్నికలు కండక్టర్ చేసి పంపి చేసే వాళ్ళు అధికారానికి అతి తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ కారణం వల్ల ప్రజల జీవిత ప్రమాణం పెరగాలన్నా వారికొనగోలు శక్తి పెరగాలన్నా అది ఎప్పుడు జరగుతుందంటే దున్నేవాడి చేతిలో భూమి వున్నప్పుడే లేకపోతే అది వుండదు స్వయంగా నాగలి పట్టుకొని లేక మరి పట్టుకొని ఎవరు కష్టపడుతుంటే సభ్యులు ఎంతో కష్టం చేసేవారు, దున్నేవాడు అయితేనే వాడిని పోషించేవాడు అవుతారు కానీ గట్టు మీద కూర్చుని పెత్తనం చేసేవాడు యజమాని కాదు కాదు, జీతాలు వేసుకొని పొలం ఎట్లా వుందో చూడాలనుకొని షికారులా వెళ్ళి వచ్చేవారు యజమాని దున్నేవాడు కాదు ఇప్పుడు మనం బిల్లు పెడుతున్నది రైతు ఎవరో, భూస్వామి ఎవరో తెలియకుండా రాజునూ, రంగప్పనూ ఒకే రాటన కట్టి ఉపన్యాసాలు దండిగా జరుగుతోంది మొదటిలోనే శాస్త్రీయమైన నిర్వచనం యివ్వవలసివుంటుంది కనీస్థాయిని పార్టీ మార్క్సిస్టులు అంచనా వేసినదాని ప్రకారం చూచిన ప్రకారం యీ నాడు కొద్దిపాటి తేడాలున్నప్పటికీ సారవంతమైన, మేలు రకమైన భూమి మాగాణి పది ఎకరాలకు మించిన రైతు ఎవ్వరూ కూడా వ్యవసాయంగా కష్టం చేయడంలేదు తక్కువ వున్నవారు మాత్రమే కొంతమంది కూలీలను పెట్టుకొని, జీతగాళ్లను పెట్టుకొని వ్యవసాయం చేస్తుంటారు అంతేగాని పదెకరాలకు పైన వున్న రైతు స్వయంగా కష్టం చేసే సమస్యలేనేలేదు భూస్వామ్య విధానం రద్దు చేయాలంటే సారవంతమైన మాగాణి భూమిని గరిష్ట పరిమితిగా స్థాపించడు హోల్డింగుగా నిర్ణయించవలసివుంటుంది. రెండవది, గ్రామాలలోని సాంఘిక జీవితం మీద భూస్వాములు ఆధిపత్యం వహించి అన్యాయాలు జరుపుతున్నారనేది పెద్దగా చెప్పవలసిన అవసరం లేదు మన సమాజం అభివృద్ధికి ఆటంకాలుగా వున్నవి జమీందారీ విధానం, భూస్వామ్య విధానం అనేవి చిన్న పిల్లవానికి కూడా తెలిసిన విషయాలే. భూస్వాములు కూడా జమీందారులు దుర్మార్గులు వారే సమాజానికి ఆటంకం అంటున్నారు. కానీ యీ భూసామ్య విధానం అతి తీవ్రంగా ఉన్నది అది రద్దుచేస్తేనే గానీ సాంఘిక జీవితం మీద వారి బోటి తొలగితేనే గానీ మధ్య తరగతి ప్రజలు తలెత్తుకొని తిరగడానికి, సమాజంలో బ్రతకడానికి అవకాశం ఉండదు ఇది యీ నాడు రావలసిన పెద్ద మార్పు ఇది జరగాలంటే జమీందారీ విధానం రద్దు కావాలంటే గరిష్ట పరిమితి ఉంచితేనే సాధ్యమవుతుంది. అంతరంటే ఎక్కువ భూములు ఉంచితే భూస్వాములు భూస్వాములుగానే ఉంటారు ఈ నాడు యీ బిల్లులో ఏది సారవంతమైన భూమి, ఏది సారవంతమైన భూమి కాదు అనేది నిర్ణయించడానికి 'Joint meat' లివి కలిగిన ఏ ఒక్క భూస్వామి కూడా దీని క్రిందికి రాడు. నాకు

తెలుసు. ఏమీ తెలియని వెనుకబడిన కులపు మనిషి —కుడు అంటే పండుగ అనుకునే మనుషులు దీనిక్రింద కు వస్తారు తప్ప తెలివిగలవాళ్ళెవ్వరూ రారు అనావారీ, తరంవారీ అనేవి ఎం. టి రాజుగారి లెక్కల ప్రకారం, వెంకటసుబ్బయ్యగారి లెక్కల ప్రకారం భూములలో పచ్చే పంటలు యివన్నీ చూస్తే —అంతో ఇంతో డబ్బు—లంచం క్రింద ఖర్చు. వారు చక్కగా బయటపడగలుగుతారు వారి కుటుంబంలో వున్న స్త్రీలు పూత పూసిన తంగేడు చెట్లవలె అవుతారు. నైజాము కాలంలో అధికారుల భార్యలు పూత పూసిన తంగేళ్ళవలె బంగారపు నగలు ధరించారు యీ బిల్లు ఆటువంటి అవకాశమే కలిగిస్తోంది వారికి. పేదవారికి పంచడానికి యిది కుంట భూమి కూడా లేకుండా చేస్తుంది అందువల్ల మార్క్సిస్టు పార్టీ ప్రతిపాదన ఏమంటే యీ అనావారీ, తరంవారీ కాదు రెండుకారులు, ఒక కారు పంట అనేది తప్పు అది ఏవిధంగా వాటరి డౌన్ చేయబడిందో చూచాము పంచపాండవులంటే నాకు తెలియదా పంచం కోళ్ళలా ముగ్గురిని చెప్పబోయి ఏదో చేసినట్లుగా ఉన్నది ప్రభుత్వం లెక్కలు చూచిరట్లయితే ఎకరంలో 7-8 బస్తాలు పండితే మంచి పంట భూమి అనుకొంటున్నారు కాబట్టి పది—పదకొండు ఎకరాలని నిర్ణయించపంటున్నాను పది—పదకొండు బస్తాంకంటే ఎక్కువ పండేవాటిని సారవంతమైన భూములుగా లెక్క—వేయవచ్చు. అంతకు రక్కువ పండే వాటిని సారవంతం కాని మెట్ట—సారవంతమైనవి 20 ఎకరాలు, సారవంతం కానివి 30 ఎకరాలు అని పెట్టవచ్చు. కానీ అంతకుమించి పెట్టినట్లయితే మాత్రం పంపకానికి భూమి ఏమీ మిగలదు. ఇది చేస్తే అనావారీ, తరంవారీ చిక్కులు, చుధ్యదళారీలకు అక్రమ ఆదాయాలూ లేకుండా పోతాయి. పిల్లలకు భూమి లేకుండా ఎట్లా అంటున్నారు. మన సమాజం రానురాను సమిష్టి పద్ధతి చేసుకొనే వైపు పోతున్నది. రానున్న సంవత్సరాలలో మొత్తం భూమంతా సమాజపరంయి, సమిష్టి వ్యవసాయక్షేత్రమై, ఇప్పుడు అందరినోటినుంచి వల్లించబడుతున్న సోషలిస్టు సమాజం వచ్చేటప్పుడు మా పిల్లలకు ఎట్లా అనే ఆలోచన రావడం ప్రగతికి మార్గం కాదు, అది ప్రగతి నిరోధానికే మూలమైన ఆలోచన అవుతుంది. కుటుంబ విషయం వచ్చేసరికి చాలా హాస్యాస్పదంగా ఉంది. కుటుంబం అంటే ఐదుగురు అన్నారు. పెద్ద కొడుకులను పెళ్ళి కానివారిని మినహాయిస్తున్నారు. వారిపై ఆధారపడే తల్లిదండ్రులను మినహాయిస్తున్నారు. అందరూ కలిసి స్టాండర్డ్ హోల్డింగ్ పెట్టుకోవచ్చును తరువాత పంచుకోవచ్చును. కాగితంమీద విభజన అక్కడకు అక్కడ బహాల్. ఇంతకంటే మరేమీ ఉండదు. మైనరైనా మేజరైనా ఐదుగురిని ఒక కుటుంబయూనిట్‌గా తీసుకోండి. ఐదుగురికి మించి ఉంటే మేము చెప్పిన [illegible] ఇవ్వడం వంతు పెంచండి. అట్లా ఎంత పెంచినా ఎగ్రిగేట్ [illegible] ఐదుగురికంటే తక్కువ ఉంటే [illegible] ఐదువందలు చొప్పున [illegible] యివుంటూపోవాలి. [illegible] తగ్గకుండా ఉండాలి [illegible]

గ్రామాలలో ఉన్న వారి భూముల గురించేనా ఆలోచన? గ్రామాలలో మూడులు ఉంచుకుని పట్టణాలలో పెద్ద ఉద్యోగాలు చేసేవారి గురించి మా ప్రతిపాదన ఏ ఉంటే నెల ఒక్కింటికి వెయ్యి రూపాయలు ఆదాయం పైన ఉద్యోగం ద్వారా కాని వ్యాపారం ద్వారా కాని వ్యవసాయంతో నిమిత్తం లేకుండా ఆదాయం వచ్చేవారికి గ్రామాలలో సెంటుభూమి కూడా ఉండనవసరం లేదు వారి భూమి మొత్తం స్వాధీనం చేసుకోవలసి ఉంటుంది. గ్రామాలలో భూస్వాములనుంచి పట్టణాలలో ఎక్కువగా సంపాదించేవారినుంచి తీసుకున్న భూములకు నష్టపరిహారం ఇవ్వవారికి వీలులేదు ఉచితంగా తీసుకోవాలని మా అభిప్రాయం. చిన్న సంస్థలు కాపాడడం మూలంగా వ్యవసాయం చేసుకోలేము. ఏ గుమాస్తాగిరియో పాన్ దుకాణమో పెట్టుకుని బ్రతుకుతామా అనుకునేవారికి ఆసక్తి ఇచ్చి దున్నుకునేదానికి సిద్ధపడక ప్రభుత్వానికి అప్పగిస్తే అటువంటి వారినుంచి రీజనబుల్ ప్రైస్‌కు భూమి తీసుకుని వేరేవారికి ఇవ్వవచ్చు ఈ కౌలుదారుల విషయం చాలా జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంది హైదరాబాదు కౌలుదారుల చట్ట ప్రకారం నిర్మించబడినట్టి కౌలుదారులగురించి చెప్పారుకాని ఇతర కౌలుదారులగురించి ఇందులో ఏమీ చెప్పలేదు మా పార్టీ ప్రతిపాదన ఏమిటంటే ఈ బిల్లు ప్రకటింపబడేనాటికి, అంటే నోటిఫికేషన్‌నాటికి, వరుసగా ఆరుసంవత్సరాలు కబ్జాలో ఉంటే వారిని రక్షిత కౌలుదారులుగా పరిగణించాలని. వరుసగా 12 సంవత్సరాలు ఎక్కడ ఉంటే వారిని ఆసామీ సిక్మీదారులుగా తీసుకోవాలి దీనిని హైదరాబాదు కౌలుదారుల చట్టంలో ఇమిడ్చారు ఇటువంటి వాటిని ఉపయోగించిచేయవలసిన అవసరం ఉంది పండ్ల తోటలను మినహాయించవలసిన పని లేదు. అది సారవంతమైన భూమి కాబట్టి మొదటి తరగతి భూములుగా లెక్కకట్టాలని మా ప్రతిపాదన నిమ్మ, నారింజ, బత్తాయి, కొబ్బరి, ద్రాక్ష ఇటువంటివాటిని వదలిపెట్టరాదని మా ప్రతిపాదన విద్యాసంస్థలక్రింద మత సంస్థలక్రింద భూదానయజ్ఞం క్రిందఉన్నభూములను చట్ట నుంచి మినహాయించవలసినపనిలేదు. వ్యవసాయకళాశాలలో వ్యవసాయ పరిశోధనల నిమిత్తం పెట్టుకున్న భూములకు మినహాయింపు ఉండాలి. మిగతావి కళాశాల బిల్డింగ్సు నిమిత్తం కాని ఆటస్థలాల నిమిత్తం కాని పెట్టుకున్న భూములను వదలిపెట్టవచ్చును. 1970 సెప్టెంబరు 26 వ తేదీనుంచి రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఉండాలి. ఇవి మా పార్టీ ప్రతిపాదనలు. ఆంధ్రప్రదేశ్‌లోను మిగతా రాష్ట్రాలలోను వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకుని 1971 లోనే బినామి ట్రాన్సాక్షన్ ఎన్నో జరిగాయి. వాటిని రద్దు చేయాలని మా పార్టీ చెబుతోంది. ఆర్డినెన్సు వచ్చినతరువాత జరిగిన అమ్మకాల గురించి నెం 7 క్రింద ఎన్నో అవకాశాలున్నాయి వాటిని రద్దుచేయాలి దొంగ విడాకుల గురించి హెచ్చరిస్తూనే ఉన్నాం. వాటిని చట్టబద్ధం చేసే అవకాశం ఉంది వాటిని తిరిగివేయాలి ఇప్పుడున్న ట్రిబ్యునల్ద్వారా కాకుండా ప్రజా కమిటీలను వేయాలి. వాటిలో సీలింగ్‌పై బడినవారికి ఓటు హక్కు లేకుండాను ఎన్నుకోబడడానికి అవకాశం లేకుండాను గ్రామస్థులు రైతు కూలీలు ఎన్నుకునే కమిటీలు యేర్పడాలి. రివిన్యూ ఇన్‌స్పెక్టర్ దానికి ఎక్స్ అఫీషియో మెంబరుగా అందులో పాల్గొనవచ్చును. [illegible] జరగాలి కాని ట్రిబ్యునల్స్‌కు అప్పగిస్తే మొత్తం [illegible]

శ్రీ కొండా లక్ష్మణబాపూజీ :—డిస్ట్రిబ్యూషన్ ట్రిబ్యునల్‌కు అప్పగించలేదు కదా.

శ్రీ ఎమ్. ఓంకార్ :—మా పార్టీ అభిప్రాయం నేను చెబుతున్నాను. ప్రధానమైనది ఏమిటంటే ప్రజలపై ప్రభుత్వానికి విశ్వాసం ఉండాలి. రెండు సంవత్సరాలు పైలిశిక్ష గురించి అప్పుడే ఎంతో గొడవ బయలుదేరింది. పోలీసు నిర్బంధం లేకుండా ప్రజలపై ఆధారపడి డిస్ట్రిబ్యూషన్ జరిగినప్పుడే భూమిలేనివానికి భూమి వస్తుందికాని అంతవరకు రాదు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, ఈ రాష్ట్రంలోనేకాక మొత్తం భారతదేశంలో ఈ భూ సంస్కరణల బిల్లు గతసంవత్సరంనుంచి ప్రజలలో ఆలోచనలను రేకెత్తించింది. కాశ్మీరునుంచి కన్యాకుమారివరకు ప్రజలు పేచి ఉన్నారు. ఇది ఒక క్రొత్త క్రౌండ్ సోషియో ఎకనమిక్ ప్రాబ్లమ్స్‌మీద వచ్చిన క్రొత్త క్రౌండ్ దీని విషయంలో రాడికల్స్ ఒక తీరుగా మాట్లాడుతున్నారు. రాడికల్స్ కానివారు మరొకతీరుగా మాట్లాడుతున్నారు. రాడికాలిజం అనేదానికి ఒక స్థాయిలేదు. ఒకరు ఆర్థ ఎకరం అంటే మరొకరు మూడు కుంటలు అంటారు. దీనికి ఒక స్టాండర్డు నిర్ణయించుకోవాలి. రేషనల్ మార్క్సిస్టులు రేషనల్ కమ్యూనిస్టులు వాదన ఎట్లా ఉందో చూద్దాం. The Punjab C. P. I. for instance had been sticking to the stand for over a year now that the range of ceiling in the State should be 20 to 30 ordinary acres, but when the Congress Government apporoved 10-48 acres slogan, the C P. I. gave up its stand to fall in line with the Congress slogan. పంజాబుకు చెందిన శ్రీ సత్యపాల్ డాంగ్ గారు లెఫ్టిస్టు ఆర్థిక శాస్త్రవేత్త 20–30 ఎకరాలు వుండవచ్చును ఇన్నారు. కాంగ్రెసు రీవారు 10–18 ఎకరాలు అన్నతరువాత క్రైప్ కరస్పాండెంట్సు అడిగితే ఆయన చెప్పారు. "Mr. Dang కాంగ్రెసువారు 10–18 ఎకరాలు అన్నారు కాబట్టి మేము మార్చుకోక తప్పలేదు అన్నారు. ఇందులో పొటీలేతప్ప సైంటిఫిక్ బేసిస్ ఎక్కడా కనపడడంలేదు. ఈ మధ్యనే పంజాబు యూనివర్సిటీకి చెందిన మరొక లెఫ్టిస్టు ప్రొఫెసరు డా. జి. యస్. భల్లా ఇట్లా చెప్పారు. He reported on changing structure of agriculture in Haryana. The report is an importane document to identify the middle farmer in the present stage of planning and technology in Agriculture. Dr. Bhalla is a Leftist of Punjab Government భారతదేశంలో పంజాబు తరువాత హర్యానా వ్యవసాయకంగా ఎడ్వాన్స్ ఐన రాష్ట్రం. According to the report in the case of 10-20 acres group the annual saving is R. 1422 only while the net annual saving of a farmer in the 20-30 acres group is Rs. 3970/-, ఆయన ఆలోచన ప్రకారం హర్యానాలో 20–30 ఎకరాలుంటే పేవింగ్స్ రు. 3900 లు ఇచ్చారు.

శ్రీ ఎన్. వాగిరెడ్డి :— 30 ఎకరాయి మాకు ఇప్పే రు. 3,000 [illegible]

శ్రీ పి జనార్దనరెడ్డి — వారు చెప్పింది నేను చెబుతున్నాను అట్లానే కమ్యూనిస్టుపార్టీ 1918-19 లో లెనిన్‌గారు ఉన్నప్పటి మౌలికమైన సిద్ధాంతం ఏమిటి? లెఫ్టిస్టులు మాట్లాడినా, కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టులు మాట్లాడినా భూస్వాములు ఒక భూతంగా మాట్లాడతారు. అయితే మిడిల్ పెజెంటు గురించి డెఫినిషన్ గురించి ప్రొద్దున రీజియనల్ కమిటీలో వచ్చింది మిడిల్‌క్లాస్ పెజెంట్‌కు సంబంధించి According to Lenin the policy of the workers and peasant Government and Communist party must be promoted by the split of agreement between the proletariat and the poor peasants one the one hand and the middle peasants on the other- అయితే మిడిల్ పెజెంట్ అసలు యఫెక్ట్ అయేది. మిడిల్ పెజెంట్ వాదన ఏమిటంటే భూస్వాములకున్నూ పెద్ద బూర్జువా యిండస్ట్రియలిస్టులకున్నూ ఎక్కడా భేదం లేదని.

శ్రీ రామచంద్రారెడ్డి —మిడిల్‌పెజెంట్ అంటే వారి దృష్టిలో ఎవరున్నారు?

శ్రీ కె లక్ష్మణబాపూజీ — పెజెంట్ అనేదాని వ్యాఖ్యానం చేయండి.

శ్రీ పి జనార్దనరెడ్డి — హర్యానాలో 20 టు 30 ఎకరాలున్నవారిని మిడిల్ పెజెంట్ అన్నారు. Mr Lenin says" a Communist society the middle peasant will be an ourside only when we alleviate and improve their economic condition if tomorrow we can supply one lakh first class tractors with fuel and drivers, the middle peasant would say 'I am for Communist." అందుకని అధ్యక్ష మహాశయా లెనిన్ కాలంలోకూడా మిడిల్ క్లాసు పెజెంటుతో తగాదా పడలేదు. అది న్యాయంకూడాకాదు మిడిల్‌క్లాసు పెజెంట్సు అంటే మనం అంతా మిడిల్‌క్లాస్ పెజెంట్సుమే.

శ్రీ బి. ఎల్లారెడ్డి : — మీ దృష్టిలో మీడిల్‌క్లాస్ పెజెంట్ అంటే ఏమిటి?

శ్రీ పి జనార్దనరెడ్డి :— మిడిల్‌క్లాసు పెజెంటుఅంటే ట్రాక్టర్సుతో వ్యవసాయం చేసేవారు. దున్నేవానికే భూములు యిచ్చేది అనే స్లోగనుకు కాలదోషం పట్టింది వోట్ కాచింగ్ స్లోగన్సు చేయడంకాదు, సైంటిఫిక్ అప్రోచ్ కావాలి సోషలిజం స్లోగన్‌లో పెజంట్సు దేశం మొత్తం మీద ఇన్‌వాల్వ్ అయ్యే స్లోగనుకావాలి.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :—మిడిల్ పెజెంట్సు అన్నారు 20 ఎకరాలనుంచి 30 ఎకరాలు ఉన్నవారన్నారు కదా?

శ్రీ పి. జనార్దనరెడ్డి :— నేను అనలేదు. కమ్యూనిస్టుపార్టీ రిపెర్చి బ్యూరో వారన్నారు,

శ్రీ కె. లక్ష్మణబాపూజీ :—ఫ్యామిలీలో ఎంతమంది పర్సన్సు ఉండా అంటారు?

శ్రీ కె. ధర్మోదరరావు (బుగ్గారం) :— కొండాలక్ష్మణ బాపూజీగారికి ఉన్న ఆస్తి ఎంత?

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :— వారిని ఖరీజు చేసేటంత ఆస్తి ఉంది

శ్రీ జె. దామోదరరావు :— అధ్యక్షులు ఉండగా వారు ఎందుకు లేచి డిస్టర్బ్ చేస్తున్నారు.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :—క్లారిఫికేషను అడిగే అధికారం నాకుఉంది. వారు నన్ను అడిగే అధికారం లేదు వారు మాట్లాడినప్పుడు వారినికూడా అడుగుతున్నాను

శ్రీ వి. శ్రీకృష్ణ :— దీనిమీద ఎక్కువసైము తీసుకోకుండా ఒక చిన్న క్లారిఫికేషన్ యిస్తే సరిపోతుందనుకుంటాను నిన్నటివరకు లెనిన్ అందరిని ప్రోలిటేరియన్సుగా చేయాలని ప్రోలిటేరియన్సు మాత్రమే ప్రభుత్వంలోఉండి రైతులను ఏమి ఆస్తి లేనటువంటి వారిగా చేస్తారని ప్రచారం చేసి దేశం అంతా మోసగించారు. ఇప్పుడు మిడిల్ పెజెంటుతో కార్మికునికి ఐక్యతకావాలన్నారని చేర్చుకున్నారని చెబుతున్నారు. వారు చదివినటువంటిది కరెక్టే కార్మికులకు రైతాంగానికి మధ్య ఐక్యత కావాలి. ఏ రైతుతో సంబంధం చల్లపల్లి జమీందారులతో మాత్రంకాదు, దోపిడి చేసేవారితో కాదు. స్వయముగా సేద్యము చేసుకునేవారు తప్ప మరొకరుకాదు.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :— మధ్యతరగతి రైతు అంటే జనార్ధన్‌రెడ్డి గారు రారు.

శ్రీ ఎడ్ల గోపయ్య :— ఎవరిని అయినప్పటికీ ఆస్థి లెక్కకట్టి చెప్పాలనే పద్ధతి మంచిదా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అందరి సభ్యుల అనుమానం ఏమిటంటే లాండ్ రిఫార్మ్స్ మూడు సార్లు జరిగాయి, మళ్లా ఒప్పుకుంటున్నాం, ఇది చాలా మంచి నిర్ణయం అంటున్నాం, అయితే అన్ని రిఫార్మ్స్‌కి మన పార్టీలు సిద్ధమయినాయా అని ప్రశ్నిస్తున్నాను. మనకు పార్లమెంటులో వాంఛూ కమిటి రిపోర్టు వచ్చింది. క్యాష్ సీలింగ్ ఉంది, ఇన్కం సీలింగు ఉంది. ఇవన్నీ పార్లమెంటులో ఇందిరాగాంధి గారు ఒట్టదాళలు చేసినారు, కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు చెప్పకుండా. ఏ సీలింగు రానప్పుడు క్యాష్ సీలింగు రానప్పుడు, ఇన్కం సీలింగు రానప్పుడు దీనికి మాత్రం తొందర ఏముంది ? 78 ఇండస్ట్రియల్ హౌసెస్ మన దేశాన్ని పరిపాలిస్తున్నాయి. వాటి మీద సీలింగు పెట్టవలసిన అవసరం ఉంది. శేట్ సాహూకారులందరూ ఈ దేశాన్ని గుప్పెట్లో పెట్టుకుని పరిపాలిస్తుంటే వారిమీద సీలింగు ఎందుకు పెట్టరు ? ఇదేమి ప్రజాస్వామ్యం ? మిడిల్ పెజెంట్ ఏమి చేశాడు ? మిడిల్ పెజెంట్‌కు నష్టం రానంతకాలం సంతోషమే. ఎందుచేతనంటే మిడిల్ పెజెంట్ వష్టపడితే దేశం నష్టం పడుతుంది. నిజమైన రిఫారం రావాలంటే బిర్లా హౌసెస్‌ను పెద్ద ఇండస్ట్రియలిస్టులను చిన్నాభిన్నం చేయాలి. దానికి తగిన యాక్టు తీసుకురావడానికి కృషి చేయాలి.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ యివ్వడి చైర్లోకి

మైసూరులో బిల్లు పాసయినది. వేరే యిన్కం ఉంటే ఇండస్ట్రీస్‌లో గాని వేరే సర్వీసెస్‌లో గాని 12 600 రూపాయల ఆదాయం ఉంటే భూమిమీద అధికారం లేదన్నారు. మనం కూడా అలా చేయడానికి ఎందుకు సందేహిస్తున్నారు? ఇక్కడ 12 వేలు కాదు 10 లక్షలు సంపర్సరానికి వచ్చినా భూమి ఉంచుకోవచ్చునని ఏదైతే పెడుతున్నారో అవి అనుమానాలకు దారి తీస్తున్నది. అనుమానాలు నిజం అయి పోతున్నాయనే అనుమానం కలుగుతుంది. ఈ ఆక్టులో వేరే ఏదయినా యిన్కం ఉంటే వారందరికి మొత్తానికి భూమి ఉండవచ్చునని అన్నంతకాలం రేపికిలిజం ఎక్కడ? అపన్నీ వట్టి స్లోగన్—మాంగరింగ్ అవుతుంది. ఇంక తెలంగాణా ప్రాంతం విషయం చర్చిస్తే చాలా వెనుకబడిపోయినాం. ఇప్పుడు ఇండస్ట్రీయలిస్టులు గాని క్యాపిటలిస్టులు గాని డామినేటు చేస్తున్నారని లెఫ్టిస్టులు అంటారు. ఈ ఏరియాలో ఆంధ్రులు డామినేటు చేస్తున్నారని నిన్నటివరకు మొత్తుకున్నాము. ఎంత కష్టపడ్డామో అందరికీ తెలుసును. ఇప్పుడుకూడా అదే పరిస్థితి ఉంది. అప్పుడు మూవ్‌మెంటు వచ్చింది ఇందిరాగాంధి గారు తెలంగాణా వాళ్ళని చీఫ్ మినిష్టరును చేసినారు. అయితే డామినేషన్ ఎవరిది ఉంటుంది అంటే ఎకనామిక్ గ్రూప్స్‌లో పైనాన్సెస్ ఎవరిదగ్గర ఉంటాయో అక్కడే పొలిటికల్ సెంటర్ ఉంటుంది. తెలంగాణాలో తొండలు గుడ్లు పెట్టే భూములు ఎక్కడ, ఆంధ్రలో రత్నాలు పండే మంచి భూములు ఎక్కడ? ఆ భూమి అక్కడ పెట్టుకుని మళ్ళా డిసెంట్ చేసే ప్రయత్నం చేస్తూ తెలంగాణావారు ఎంత మొత్తుకున్నా వినడంలేదు.

శ్రీ సి వి కె. రావు :—లెనిన్ దగ్గరనుంచి తెలంగాణా వరకు పోయినారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—మొన్నటివరకు చైనా రష్యాలు భాయిభాయి అనుకునే వారు. అందుచేత పరిస్థితులలో మార్పు ఉంటూ ఉంటుంది. తెలంగాణాకు చాలా అన్యాయం జరుగుతున్నది. 10 ఎకరాలు కొబ్బరి తోటలు ఎక్కడ 40 ఎకరాలు తొండలు గుడ్లు పెట్టే భూములు ఎక్కడ? ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి. ఇది యిదే విధముగా పాసుచేస్తే ప్రజలను ఫేస్ చేయలేకుండా అయిపోతారు. అందుచేత మార్పులకు ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. బసవ్వ (ఉరవకొండ) :—అధ్యక్ష, కుటుంబానికి ఇంత పరిమితి గల భూమి అని ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. రాయలసీమకు కొంత నష్టము జరుగుతున్నది. రాయలసీమలోని మెట్ట ప్రాంతాలలో ఎక్కువగా కరువు కాటకాలకు గురి అయ్యే భాగము వుంది. అనంతపురం జిల్లాలోని భూములు విస్తృతమైనవే కాకుండా అన్నిరకాల మెట్ట భూములలోను పంట పండేది చాల తక్కువ. 4 సం.లకు ఒకసారి అయినా పంట పండదు కరువుకు గురి అయ్యే ప్రాంతాలలోని మెట్ట భూములకు 20 పర్సంటు అదనముగా సీలింగు నిర్ణయించే పీర్వాటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. లేకపోతే వారికి నష్టము వస్తుంది. పోయినపాతి బిల్లుకంటె ఇప్పుడు నష్ట పరిహారమ్ము డబుల్ చేశారు. రైతులకు ఉన్న అభ్యంతరములు క్షుణ్ణముగా విన్నట్లయితే, కొంత ఎంక్వయిరీ చేయిస్తే విషయాలు తెలుస్తాయి.

వాల మీద ఎక్కువైన అప్పులపాలై వున్నారు. అందువల్ల కాంపెన్సేషను మార్కెట్ ధరలో సగము పంతు అయినా యిస్తే న్యాయము చేసినవారవుతామని మనవి చేస్తున్నాను. 10 లక్షల ఎకరాల భూములు మాత్రమే వుంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంకా ఎక్కువ దొరికేలాగున్నా ఎందుకు చేర్చలేదో ఆశ్చర్యముగా వుంది. కొంతమందికి భూములు వుండవు కేవలం మిగతా ఆస్తులు కూడ వున్నవి. వ్యాపారము వుంది. బస్సులు వున్నవి. నెలనెలా కనబడనంత లాభాన్ని పొందే సదుపాయాలు వున్నవి పెద్ద ఉద్యోగులు నెలకి 1,000, 2,000 జీతాలు వచ్చే పరిస్థితి వుంది. ఇటువంటి వారినుంచి కూడ భూమిని తీసుకుంటే ఇంకా కొంత మాత్రమే వచ్చి పేదలకు యిచ్చేదానికి వీలు కలుగుతుంది. అది చేస్తుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను పట్టణ ఆస్తులపైన 2 లక్షల నుంచి 5 లక్షల వరకు సీలింగు పెట్టాలనే దుమారం లేచింది గ్రామాలలో 20, 30 ఎకరాలు మీద 70, 80 వేలు కంటె ఎక్కువ ఆదాయము రాదు. నగరాలలో వుండే ఆస్తులపైన 2 నుంచి 5 లక్షల వరకు సీలింగు ఆనేటప్పటికి చాల దేవా ఎత్తుస్తున్నది దీనివల్ల పల్లెలలో వున్న రైతాంగవర్గములో సంతృప్తి అనేది వుండదు. అందువల్ల నగరాలలో వున్నవారి ఆస్తులనుకూడ తగ్గించి పల్లెలలోని రైతాంగముతో సమానముగా సీలింగుని పెట్టడము న్యాయమని మనవిచేస్తున్నాను. భూపంపకము విధానము తీసుకు వచ్చినందుకు కొంతమంది ఒక రకముగా మాట్లాడుతున్నారు. సోషలిజము ఇంతటితో రాపోయినా క్రమముగా సోషలిజాన్ని స్థాపించే అవకాశము కలుగుతుంది. నేటికైనా ఈ బిల్లును తీసుకువచ్చి కొంతమందికయినా భూమిని పంచే ఏర్పాటు చేసినందుకు గర్వించవలసి వుంటుంది. మిగులు భూమి ఎట్లా పంచుతారనే అనుమానము ఒకటి దేశములో వుంది. బంజరు భూములకు పట్టాలు యిచ్చినా నేటికీ పేదవారికి స్వాధీనము కాలేదు. ఇవి మాత్రము ఎట్లా పేదవారికి పోతాయి అనే రకముగా మాట్లాడుతున్నారు భూపంపకానికి సరియైన ఏర్పాటు చేస్తే మిగులు భూమి సక్రమముగా పంపకము చేయడానికి వీలు అవుతుంది. కాబట్టి కట్టుదిట్టముగా అమలుచేయాలని మనవిచేస్తున్నాను

శ్రీ బి. రామశర్మ :— అధ్యక్ష, దారిద్ర్య దశలో వున్నటువంటి భూ సంస్కరణలను అనేక రూపాలలో తూట్లు పొడవడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ఎందువల్ల అనేది చూసినప్పుడు మంత్రివర్గము మీద భూస్వాముల పట్టు బలముగా వుందనేది స్పష్టముగా బయటపడుతున్నది. మిగులు భూమి 19 లక్షలు ఎకరాలు వరకు దొరుకుతుందని చెబుతున్నారు. ఇదివరకు క్లాసిఫికేషన్సులో 36, 42, 48, 54 అన్నవారు ఇప్పుడు 40, 45, 50, 51 ఎకరాలు అని ఈ విధంగా మార్చడము జరిగింది. తెలంగాణాలో డ్రై భూములు, ఆంధ్రలో సారవంతమైన భూములు అనే వాదన చెబుతున్నారు. అట్లా అయితే 50 కాదు 100 ఎకరాలు పెట్టినా బాగు పడతారా అని అడుగుతున్నాను. రైతుకు నీటివసతి కల్పిస్తే, రెండు పంటలు పండితే ఎంతో బాగుపడతాడు అనే వాదన వస్తున్నది. ఏ రైతులు నాశనమవుతున్నారు? దీనిద్వారా ధనిక రైతులు నాశనమవుతారను కోనడానికి వీలులేదు. కొద్ది మంది భూస్వాములకే ఈ బిల్లు వల్ల దెబ్బ తగులుతుంది. ఆ భూస్వాములు ఈనాడు వారి ప్రతినిధులద్వారా

రైతులు రైతులు అని ముద్ర వేస్తూ అసెంబ్లీలో పోట్లాట చేస్తున్నారు. ఈ చట్టము ద్వారా పంపకము చేయాలనుకొంటున్న భూమి కాని, కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రణాళికలలో చెప్పినది కాని అమలుజరుపుతారనే గ్యారంటీ ఈ నాడు ఈ బిల్లుద్వారా కన్పించడములేదు. రెండు పంటలు పండే భూములు 10–18 ఎకరాల మధ్య సీలింగ్ పెట్టినపుడు ఇంకా దానిని పెంచాలనే వాదన సరియైనదికాదు. ఈ భూములిస్తే దున్ను కొనడానికి ఎద్దులున్నవా ? విత్తనాలు వున్నవా ? ఈ భూములను దున్నేది లేదు. మరల ఈ భూములు భూస్వాముల దగ్గరకే వస్తాయి అనే వాదన కొంతమంది చేస్తున్నారు. అంటే వుద్దేశము ఏమిటి ? వారికి భూమి అవసరము లేదు, వున్న భూమి అంతా మాదగ్గరనే వుండాలి మేమే భూస్వాములుగా వుండాలి అసెంబ్లీలో మేమే మెంబర్లుగా వుండాలి, పంచాయతీ సమితి అధ్యక్షులుగా మేమే వుండాలి, సుంత్రులుగా మేమే వుండాలి, రోజు రోజుకు పెరుగుతూ వుండాలనే వాదన తప్పితే మరొకటిగాదు భూమి లేనటువంటి రైతుకు భూమి కల్పించడము అనేటటువంటిది ప్రధానమైనటువంటి ఆశయము. దానికి అనేక పోరాటాలు జరిపారు. ఆ పోరాటములో తెలంగాణాలో తెలుగుబిడ్డలు 5 వేల మంది తమ ప్రాణాలను యిచ్చారు. ఇలాంటి చట్టము వచ్చినప్పుడు దానిని ఖచ్చితంగా కట్టుబట్టమైన పద్ధతులలో అమలు జరిపి భూమి లేనివారికి భూములు దక్కే విధంగా చేయాలి. కాంగ్రెస్ సభ్యులు మాట్లాడారు, యిదిర్యాడికల్ బిల్ అవునా అని అడుగుతున్నాను, అయితే యింతకంటే ర్యాడికల్ బిల్ యీ కాంగ్రెస్ హయాములో వస్తుందని ఆశించము లేదు. ఆ వచ్చినదానిని అయినా అమలుకుండా అమలు జరుపాలంటే అనేక రూపాలలో ఆటంకపరుస్తూ రోజు రోజుకు తోటలు పెంచుతున్నారు. ఆంధ్ర ప్రాంతములో కొబ్బరి తోటలు వున్నవి. మంచి ఆదాయము యిస్తున్నవి, వాటిని మాగాణి క్రింద ఎందుకు చూడకూడదు ? చెరుకు, పసుపు, ఇవి అన్ని వ్యాపారపు పంటలు, మాగాణి పంటల కంటే ఎక్కువ లాభము వీటి ద్వారా వస్తుంది వాటిని మాగాణి క్రింద చేర్చినట్లయితే యింకా అదనంగా భూమి రాబడానికి అవకాశము వుంటుంది. పోతే తెలంగాణాలో బావులు వున్నవి, కొత్త విత్తనాలు హైయ్యిల్డింగ్ వెరైటీస్ వచ్చిన తరువాత జయ వెరైటి వరి ధాన్యము ఎకరాకు 40 బస్తాలు పండిస్తున్నారు. అయితే అట్లా బావుల క్రింద వుండే తరిని మెట్టగా గుర్తిస్తున్నారు, 30, 40 బస్తాలు పండించే సందర్భములో 23 ఎకరాలు 30 ఎకరాలు బావుల క్రింద వుండాలని పెడితే యిది భూస్వాముల కొరకు చేసింది తప్పితే యింకొకటి గాదు, అందుని వాటిని తరి క్రింద చేర్చాలని కోరుతున్నాను. పోతే కరువు ప్రాంతము అని చెప్పి యింకా ఒక్కటి రెండు ఎకరాలు అదనంగా యిస్తున్నారు, యిట్లా మినహాయింపులు పెట్టడము సమంజసము గాదు. పర్రె కాలవల గురించి ఎవరు కష్టపడనవసరములేదు. నీరు వాటిలోకి దాని అంత అదే వస్తుంది, సంవత్సరానికి మూడు పంటలు పండుతాయి, వాటిని మెట్టగా గుర్తిస్తున్నారు. ఎక్కడికక్కడ మినహాయింపులు యిచ్చి మేము భూములు పంచుతామని చెబితే పంపకము జరుగుతుందా ? ప్రజలకు ఆశలు చూపించి వారిని మోసము చేయడం తప్ప మరేమి లేదు. అయితే ప్రజలు మోసపోయే స్థితిలో లేరు.

మోసము చేయడానికి సద్ధపడితే వాని జవాబు చెబుతారు. భూములు పంచాలనే సందర్భములో జరిగిన ప్రదర్శనలో లక్ష మంది జనము బయలుదేరి వచ్చారు. భూస్వాముల భూములు మాకు వస్తాయనే ఆశతో వచ్చారు. ఆ ఆశను విఫలము చేస్తే అదే జనము మన మీద తిరుగు దెబ్బ తీస్తారు. ఆ విషయము కాంగ్రెస్ పార్టీ గుర్తించాలి. అందువల్ల యీ చట్టాన్ని, ఏ కన్వెన్షన్ యివ్వకుండా అమలుజరపాలి రెండవది. శిక్షలు (టిబ్యునల్స్ అంటున్నారు, రెండు సంపత్సరాల జైలు శిక్ష అనేసరికి భయపడుతున్నారు. ఎందుకు భయము ? నీకు వుండే భూమిని ప్రభుత్వానికి చెప్పడానికి ఎందుకు భయము ? ఉన్నది చెబితే శిక్ష లేదు, దాచుకోడానికి. మైసూరులో 500 రూపాయలు మహారాష్ట్రలో 200 రూపాయలు జరిమానా పెట్టారు అంటే యీ వాదన అంతా ఎందుకు ? సీలింగు కంటే ఎక్కువ వున్న భూమినే ప్రభుత్వము తీసుకుంటుంది. దానికి ఎందుకు భయపడాలి ? 500 రూపాయలు అని పెడితే, జనాన్ని మోసము చేసి బాగా సంపాదించిన భూస్వాములకు అదొక లెక్కా ? అందుని రెండు సంవత్సరాలు శిక్ష ఖచ్చితంగా పెట్టాలి, ఆ విధంగా ఖచ్చితంగా అమలు జరపాలి, అప్పుడే రావలసిన మార్పు వస్తుంది, లే పోతే మరొక రూపములో రాదు. భూములకు సంబంధించి మిటీలను వేశారు. అయితే ప్రజా కమిటీలు వుండాలి, పోతే ఆర్. డి ఓ నెక్ టరీగా వున్న పెద్దగా అనధికారులు. ఎవరైతే సీలింగును అంగీకరించి భూముల సంరక్షణము జరగాలని వుద్దేశము గలిగి వున్నారో, అటువంటి వారిని అందులో పెట్టడమువల్లనే భూమి పంపకము జరుగుతుంది. రక్షిత కౌలుదారులకు, కౌలుదారులుగా వున్నవారిని రక్షిత కౌలుదారులుగా భావించి, మరి ఆలాగే భూమి లేనటువంటి వ్యవసాయ కార్మికులకు యితర వెనుకబడిన జాతులకు యీ భూముల పంపకము సాగించాలని కోరుతున్నాను ఇప్పుడు యిచ్చినటువంటి కన్వెన్షన్ను రద్దు చేయాలి, 10 నుండి 15 ఎకరాల తరి. 25 నుండి 54 ఎకరాల ఖుష్కి వాటిని సవరించి చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—I am to announce that there will be no question hour tomorrow, being Sunday.

The House now stands adjourned till 8. 30 a. m. tomorrow.

(The House then adjourned till Half-Past-Eight of the Clock on Sunday the 3rd September, 1972)

22—14